
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
ఆదివారం 10 నవంబరు 2024




సీప్లేన్ ట్రయల్ రన్‌లో ప్రజలకు సీఎం చంద్రబాబు అభివాదం

గఘనయానం

విజయవాడ-శ్రీశైలం సీప్లేన్ ట్రయల్ రన్ సక్సెస్

- పున్నమిఘాట్ వేదికగా అద్భుత విన్యాసాలు
- ట్రయల్ రన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ప్రకాశం బ్యారేజీ, పులిచింతల, సాగర్ నుంచి శ్రీశైలం వరకూ..
- సీఎం, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరుల ప్రయాణం
- ట్రయల్ రన్‌కు భారీగా తరలివచ్చిన పర్యాటకులు
- ప్రత్యేక ఆకర్షణగా రెయిన్‌బో రంగుల వెలుగులు

రన్‌వేలు అవసరం లేదు.. విమానాశ్రయాలు అంతకంటే అవసరం లేదు.. నీరుంటే చాలు.. నేరుగా ల్యాండ్ అయిపోతుంది.. టేకాఫ్ అవుతుంది.. ఒక జెట్టీ, వాటర్ డ్రోమ్ ఉంటే చాలు.. రివ్వున ఆకాశంలోకి ఎగిరిపోయి.. అంతే వేగంగా కిందకు దిగిపోతుంది.. పర్యాటకులను అమితంగా ఆకట్టుకునే ఈ సరికొత్త సీప్లేన్ ట్రయల్ రన్ శనివారం అద్భుతంగా జరిగింది. పున్నమిఘాట్ వేదికగా, సుందరమైన కృష్ణాతీరంలో, ప్రకృతి అందాల నడుమ అటూ ఇటూ తిరిగిన ప్లేన్ విన్యాసాలను పర్యాటకులు ఆసక్తిగా తిలకించారు. పర్యాటకంపై సీఎం చంద్రబాబు ప్రసంగం, సప్తవర్ణాలను విరజిమ్మిన బాణసంచా పేలుళ్లు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.







(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పున్నమిఘాట్ వద్ద కృష్ణాతీరంలో శనివారం సీప్లేన్ ట్రయల్ రన్ అద్భుతంగా జరిగింది. ఘాట్‌లోని వాటర్ జెట్టీ వద్ద ఉదయం 10.05 గంటలకు సీప్లేన్‌ను నిలిపి ఉంచి, జెట్టీ వెనుక భాగంలో అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, బీసీ జనార్ధనరెడ్డితో పాటు ఎంపీ కేశినేని చిన్ని, స్పైస్‌జెట్ సీఎండీ అజయ్‌సింగ్, ఐఅండ్‌ఐ రాష్ట్ర, కేంద్ర అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం అయిపోగానే, సందర్శకులు వీక్షించేలా టెంట్ తెరలు తొలగించారు. సరిగ్గా 12.45 గంటలకు సీప్లేన్ సర్వీసు కృష్ణానది నుంచి బయల్దేరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఇతర ఆహ్వానితులు ప్లేన్‌లోకి ఎక్కారు. ప్లేన్‌లోకి ఎక్కేముందు చంద్రబాబు అభివాదం చేయటంతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

గ్రాండ్ వెల్కమ్

సీప్లేన్ డెమో లాంచ్‌కు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రారంభ సూచికగా భవానీ ద్వీపం సమీపంలో కృష్ణా నదిపై గ్రాండ్ ఫైర్‌వర్క్స్ జరిపారు. పడవలపై పెద్ద ఎత్తున ధ్వనిచేస్తూ సప్తవర్ణాలను ఆకాశంలోకి విరజిమ్మారు.

సీప్లేన్ సాగిందిలా..

కృష్ణానదిలో తూర్పు వైపునకు కదిలిన సీప్లేన్, ఆ వెంటనే యూటర్న్ తీసుకుని భవానీ ద్వీపం చెంతకు వెళ్లింది. ద్వీపం టవర్ సమీపంగా వెళ్లి, అక్కడి నుంచి వాయువేగంతో ముందుకు దూసుకెళ్లింది. ప్రకాశం బ్యారేజీతో పాటు నాగార్జున సాగర్, పులిచింతల డ్యామ్‌ల మీదుగా శ్రీశైలం డ్యామ్ వరకు ఈ సీప్లేన్ వెళ్లింది.


కేంద్రమంత్రి రామ్మోహన్, ఎంపీ చిన్నితో చంద్రబాబు

సమస్యల సంక్షేమం

సంక్షేమ వసతి గృహాల్లో వసతులు మృగ్యం

- ఉమ్మడి కృష్ణాలో దారుణమైన పరిస్థితులు
- పెచ్చులూడుతున్న శ్లాబులు, శిథిలావస్థలో భవనాలు
- ఫ్యాన్లు, లైట్లు అరకొరగానే ఏర్పాటు
- బాత్‌రూమ్‌ల పరిస్థితి మరీ దారుణం
- విద్యార్థులకు సరిపోని భోజనాలు
- ఐదు నెలలుగా మెస్ చార్జీలు లేక అవస్థలు
- కొన్నిచోట్ల అప్పులుచేసి వడ్డిస్తున్న వార్డెన్లు
- 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో వెల్లడైన నిజాలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఇరుకిరుకు గదులు.. ఎప్పుడు ఊడిపడతాయో తెలియని శ్లాబులు.. తలుపులు లేని బాత్‌రూంలు.. చలిలోనే స్నానాలు.. ఉడికీ ఉడకని భోజనాలు.. చాలీచాలని మెనూ చార్జీలు.. పేరుకే 'సంక్షేమ' వసతి గృహాలు కానీ.. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఏ వసతి గృహం చూసినా అంతా క్షామమే. చాలాచోట్ల ఒక్కో వార్డెన్ రెండు, మూడు వసతి గృహాలను పర్యవేక్షించాల్సి రావడంతో ఎవరెక్కడ పనిచేస్తున్నారో తెలియని పరిస్థితి. అటెండర్లు, వాచ్‌మెన్‌లే వార్డెన్ విధులు నిర్వర్తిస్తున్నారు. గత ఏడాది జూన్‌లో మెనూ చార్జీలు పెంచినా ఏ మూలకూ చాలకపోవడంతో వార్డెన్లు కొసరి, కొసరి ఖర్చు చేస్తున్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నారు, ఎంతమందికి భోజనం సిద్ధం చేయాలనే అంశాన్నే పట్టించుకోవడం మానేశారు. విద్యార్థులు కూడా కడుపునిండా తినే పరిస్థితి ఎక్కడా లేదు. ఉమ్మడి జిల్లాలోని పలు వసతి గృహాలను 'ఆంధ్రజ్యోతి' బృందం రెండు రోజుల పాటు పరిశీలించగా, విద్యార్థుల కష్టాలెన్నో వెలుగుచూశాయి.

- ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం/విజయవాడ





శిథిలావస్థకు చేరిన మొవ్వలోని బాలుర వసతి గృహం (ఇన్‌సెట్‌లో) అంగలూరు బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో డోర్లు లేని బాత్‌రూమ్‌లు

250 మంది విద్యార్థులు.. 9 గదులు

అందులోనే వసతి, అందులోనే పాఠాలు

వలందపాలెం వసతి గృహంలో పరిస్థితి

మచిలీపట్నంలోని వలందపాలెం బీసీ గురుకుల బాలికల వసతి గృహంలో తొమ్మిది గదులున్నాయి. ఇక్కడ 5 నుంచి 10 వరకు తరగతులున్నాయి. 250 మంది బాలికలు ఉన్నారు. ఈ తొమ్మిది గదుల్లోనే 250 మంది పెట్టెలు ఉన్నాయి. తరగతులు బోధించేందుకు వేరే గదులు లేకపోవడంతో విద్యార్థినుల వసతి గృహాల్లోనే పాఠాలు చెబుతున్నారు. గదిలో నలువైపులా పెట్టెలు, దుస్తులుండగా, గది మధ్యలోని ఖాళీస్థలంలో బాలికలను కూర్చోబెట్టి టీచర్లు పాఠాలు చెబుతున్నారు. నాడు-నేడు రెండో విడతలో భాగంగా రూ.1.40 కోట్ల అంచనాతో అదనపు గదుల నిర్మాణానికి 2022లో పనులు ప్రారంభించినా ఇప్పటికీ పునాదుల దశ దాటలేదు.

- కథనాలు 6లో


స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుకలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కె.వరప్రసాద్‌రెడ్డి, డాక్టర్ గురవారెడ్డితో పాటు డాక్టర్ డీఆర్కే దంపతులు

స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి.. గ్రామగ్రామానికీ దీప్తి..

దేశ సాంఘిక ఉద్యమాల చరిత్రలో ఇదొక అధ్యాయం

- పదేళ్ల ప్రస్థానం ప్రధానమంత్రి మోదీ వరకూ చేరాలి
- డాక్టర్ డీఆర్‌కే, పద్మావతి దంపతులు కారణజన్ములు
- కొనియాడిన శాంతా బయోటెక్స్ అధినేత కె.వరప్రసాద్‌రెడ్డి
- చల్లపల్లిలో ఘనంగా పదేళ్ల స్వచ్ఛోద్యమ సంబరం

చల్లపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : 'స్వచ్ఛ చల్లపల్లి' పదేళ్ల ఉద్యమ ప్రస్థానం దేశానికే ఆదర్శమని, ఆ స్ఫూర్తి దేశంలోని గ్రామగ్రామానికీ చేరాలని, అప్పుడే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని శాంతా బయోటెక్స్ అధినేత కె.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్-డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో నిరంతరాయంగా సాగుతున్న స్వచ్ఛ ఉద్యమం పదేళ్ల సంబరం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డీఆర్‌కే దంపతుల స్వచ్ఛ సంకల్పాన్ని సాకారం చేసే కార్యకర్తలను చూస్తుంటే ఆశ్చర్యం, ఆనందం కలుగుతోందన్నారు. దేశానికే ఆదర్శగ్రామంగా చల్లపల్లి నిలుస్తుందన్నారు. డీఆర్‌కే దంపతులు కారణజన్ములని, వీరు ప్రారంభించిన సేవా ఉద్యమాన్ని స్వచ్ఛ కార్యకర్తలంతా ముందుకు నడిపిస్తున్నారని అభినందించారు. స్వచ్ఛతతో పాటు చెట్లనూ కాపాడాలని, స్వచ్ఛ చల్లపల్లిలో ప్రకృతిని కాపాడటం ఉద్యమంలా సాగాలని పిలుపునిచ్చారు. దశాబ్దకాలంగా సమయదానం చేస్తున్న కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ ఏవీ గురవారెడ్డి, ఎన్నారై నాదెళ్ల సురేష్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్కతో చేసిన గృహోపకరణాలు విక్రయించండి

మంత్రి కొల్లు, కలెక్టర్ బాలాజీ



6

పోరాటాలు.. త్యాగాల ఫలం

ఉమ్మడి కృష్ణాలో 8 మందికి నామినేటెడ్ పదవులు

- సీట్లు త్యాగం చేసిన రావి, దేవదత్‌కు సముచిత గౌరవం
- వైసీపీ భౌతిక దాడులకు వెరవని పట్టాభికి కీలక బాధ్యతలు


కె.పట్టాభిరామ్


ఎస్.దేవదత్


జి.రఘురామరాజు


దూండీ రాకేశ్

పోరాటాలు.. త్యాగాలు.. విధేయతకు పట్టం కట్టారు. కూటమి పార్టీలకు సమన్యాయం చేస్తూ నామినేటెడ్ పదవులను కేటాయించారు. మన రెండు జిల్లాలకు 8 నామినేటెడ్ పదవులు లభించాయి. గత ఐదేళ్లలో టీడీపీ కోసం పోరాడిన వారికి అగ్రతాంబూలం లభించింది. పార్టీ కోసం పోరాడి, భౌతిక దాడులకు గురైన కొమ్మారెడ్డి పట్టాభి, దూండీ రాకేశ్, వీరంకి గురుమూర్తి వంటివారిని, పార్టీ గెలుపు కోసం సీట్లను త్యాగం చేసిన రావి వెంకటేశ్వరరావు, శావల దేవదత్ వంటివారిని అధిష్ఠానం గుర్తించి పదవులకు కేటాయించింది. బీజేపీకి ఒక నామినేటెడ్ పదవి దక్కింది. - (విజయవాడ-ఆంధ్రజ్యోతి)


రావి వెంకటేశ్వరరావు


వీవీ గురుమూర్తి


జి.గోపాలకృష్ణ


మట్టా ప్రసాద్

పట్టాభి పోరాటాలకు దక్కిన గౌరవం

వైసీపీ హయాంలో టీడీపీ నాయకులను తీవ్రస్థాయిలో వేధింపులకు గురిచేశారు. అలాంటి బాధితుల్లో కొమ్మారెడ్డి పట్టాభి ఒకరు. వైసీపీ సర్కార్ అక్రమాలపై బలంగా తన వాణి వినిపించిన

మిగతా 6లో..

రెండు జిల్లాల నుంచి నామినేటెడ్ పదవులు దక్కింది వీరికే..

1. ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా వీరంకి గురుమూర్తి (టీడీపీ-తోట్లవల్లూరు)
2. ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా గొట్టుముక్కల రఘురామరాజు (టీడీపీ-విజయవాడ)
3. ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ (టీడీపీ-తిరువూరు)
4. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు (టీడీపీ-గుడివాడ)
5. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ (టీడీపీ-పామర్రు)
6. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ (టీడీపీ-విజయవాడ)
7. మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మట్టా ప్రసాద్ (బీజేపీ-మచిలీపట్నం)
8. ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్ (టీడీపీ-విజయవాడ)

దుర్గగుడిలో ఆ విభాగాలకు భలే డిమాండ్

అంతర్గత బదిలీల్లో ప్రధానాలయం, స్టోర్స్‌కే పోటీ

- అధికారులపై ఒత్తిడి.. లేదంటే సిఫారసులు
- తొలి విడతలో ఎనిమిది మందికి స్థానచలనం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో అంతర్గత బదిలీలు జరిగిన ప్రతిసారీ 'టాప్'లో ఉన్న విభాగాలకు పోటీ తీవ్రంగా ఉంటోంది. ఆయా విభాగాల్లో పోస్టింగ్‌లు దక్కించుకోవడానికి అధికారులు, సిబ్బంది విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఆ విభాగాలకు పోటీ ఎక్కువ

దేవస్థానంలో సుమారు 24 నుంచి 30 విభాగాల వరకు ఉన్నాయి. ఈ విభాగాల్లో కీలకమైన సీట్లలో కొందరు పాతుకుపోతున్నారు. ఇలాంటి వారిని గుర్తించి కదిపినా తర్వాత మళ్లీ వచ్చి కూర్చుంటున్నారు. ఏఈవోలను మినహాయిస్తే సూపరింటెండెంట్ల దగ్గర నుంచి రికార్డు అసిస్టెంట్ల వరకు ఉపయోగకరంగా

మిగతా 6లో..

సమస్యల సంక్షేమం




అంగలూరు బీసీ సంక్షేమ బాలికల కళాశాల వసతిగృహంలో స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్న వంటగది

ఆంధ్రజ్యోతి పరిశీలన

- ప్రభుత్వ వసతి గృహాల్లో వసతులు కరువు
- డోర్లు, నిర్వహణలేని మరుగుదొడ్లతో అవస్థలు
- పెచ్చులూడి పడుతున్న భవనాల కింద భయం భయంగా..
- అద్దె భవనాల్లో అరకొర వసతులే దిక్కు
- 'ఆంధ్రజ్యోతి' బృందం విజిట్‌తో వెలుగులోకి అనేక సమస్యలు

పేద విద్యార్థుల ఉన్నత చదువులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు కరువయ్యాయి. డోరు, నిర్వహణ లేని మరుగుదొడ్లతో అవస్థలు పడుతున్నారు. చాలీచాలని గదుల్లో పెచ్చులూడి పడుతున్న భవనాల కింద భయం భయంగా గడుపుతున్నారు. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిధులు మంజూరు కాక మొండి పిల్లర్లు, మొండి గోడలతో వసతి గృహాల భవనాలు దర్శనమిస్తున్నాయి. 'ఆంధ్రజ్యోతి' జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన విజిట్‌లో అనేక విషయాలు వెలుగుచూశాయి.


రెడ్డిగూడెంలో బీసీ బాలుర వసతిగృహంలో విరిగిన కిటికీల తలుపులు

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ : మచిలీపట్నం బీసీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థినుల హాస్టల్ భవనం పునాదుల్లోనే మిగిలిపోయింది. 2019లో అప్పట్లో మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర బీసీ విద్యార్థినులకు హాస్టల్ కమ్ స్కూల్‌ను వలందపాలెంలో ప్రారంభించారు. 240 మంది విద్యార్థులు ఉన్న ఈ స్కూల్‌లో సరైన వసతి సదుపాయాలు కల్పించక పోవడంతో పగటి పూట తరగతి గదుల్లో పాఠాలు చదువుకుంటున్నారు, రాత్రిపూట అదే తరగతి గదుల్లో నిద్రిస్తున్నారు. హాస్టల్ విద్యార్థినులకు అదనపు భవనాలు నిర్మించేందుకు గత ప్రభుత్వం ముందుకు రాలేదు. చాలీచాలని నిధులను భవన నిర్మాణాలకు మంజూరు చేశారు. దీంతో కాంట్రాక్టర్ పునాదులు నిర్మించి పనులు నిలిపివేశారు. ఎనిమిది గదులు నిర్మించేందుకు చాలినంత నిధులు మం జూరు చేయలేదు. దీంతో పునాదులు నిర్మించగా, మిగిలిన 20 లక్షలను అప్పటి అధికారులు హాస్టల్ భవనం రిపేర్లు, మరుగుదొడ్ల రిపేర్లకు ఆ నిధులు డైవర్ట్ చేశారు. దీంతో హాస్టల్ భవనం నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. విద్యార్థుల సమస్యలు సమస్యలుగానే ఉండిపోయాయి. పగటిపూట చదువులు, రాత్రి పూట నిద్ర ఒకే గదిలో కొనసాగించాల్సి వస్తోంది.

●అంగలూరులోని బీసీ బాలికల సంక్షేమ కళాశాల వసతిగృహంలో 40 మంది డైట్ కళాశాల విద్యార్థినులు ఉంటున్నారు. వసతి గదు ల్లో స్లాబు పెచ్చులూడి వర్షం వస్తే నీరు కారుతూ ఉన్నాయి. ఎప్పుడు పెచ్చులు రాలి పడతాయోనని భయం గుప్పెట్లో విద్యార్థినులు ఉంటున్నారు. విద్యుత్ వైరింగ్‌లోకి నీరు వెళ్లి ఫ్యానులు ఎప్పటికప్పుడు కాలిపోతున్నా పట్టించుకోవడంలేదు. లైట్లు పోతే విద్యార్థినులే తెచ్చి వేసుకుంటున్నారు. బోరులో నీరు ట్యాంక్‌కు ఎక్కడానికి మోటారు సరిగా పనిచేయకపోవడంతో కుళాయి నుంచి విద్యార్థులు మోసుకెళుతున్నారు. కొన్ని బాత్రూమ్‌లకు డోరులే లేవు. ఉన్న వాటికి గడియలు లేవని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక రీడింగ్ డైనింగ్ గదుల్లో గోడలు స్లాబులో నీరు కారి నానిపోయి పాకుడు పట్టి ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితిలో ఉన్నాయి. వంట గది దీ అదే దుస్థితి.

●మొవ్వ మండలంలో మొవ్వలో నాలుగు, కూచిపూడిలో రెండు మొత్తం ఆరు హాస్టళ్లు ఉండగా, సగం మంది ఇంచార్జ్ వార్డెన్ల ఆధ్వర్యంలో హాస్టల్స్ నడుస్తున్నాయి. మొవ్వ ఎస్సీ బాలుర వసతిగృహంలో శ్లాబ్ పెచ్చులూడిపోయి కిటికిలు విరిగిపోయి పైపులైన్లు పూడుకుపోయి బాత్ రూమ్‌లు సరైన వసతులు లేక అస్తవ్యస్తంగా ఉన్నాయి. మొవ్వ బీసీ వసతిగృహంలో బాత్ రూమ్‌ల తలుపులు విరిగిపోయాయి. ఫ్లోరింగ్ పగిలిపోయింది. కాంపౌండ్ వాల్ లేదు.

● పామర్రు టీకేఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో నడుస్తున్న బీసీ కళాశాల బాలికల వసతిగృహంలో 84 మందికి గాను కేవలం 28 మందే ఉన్నారు. 15 మందికి సరిపడే ఆహారాన్ని 28 మందికి వడ్డిస్తున్నారు.

● చల్లపల్లిలో బీసీ బాలుర వసతిగృహం అద్దె భవనంలో కొనసాగుతోంది. మోపిదేవి మండలంలో ఎస్సీ బాలికల ప్రత్యేక వసతిగృహం, బాలుర వసతిగృహం, బీసీ బాలుర ఆశ్రమ వసతిగృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జిల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

● అవనిగడ్డ శివారు సీతాయిలంకలోని బీసీబాలుర వసతిగృహానికి కాంపౌండ్ వాల్ లేదు. అవనిగడ్డ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం 1976లో నిర్మించిన భవనంలోనే కొనసాగుతోంది. గదుల్లో పెచ్చులూడుతున్నాయి.

●తిరువూరు పట్టణంలోని పలు వసతి గృహాలు అద్దెభవనాల్లో అరకొర సౌకర్యాలతో విద్యార్థునులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీబాలికల హాస్టల్-1లో గదులు రిపేర్లకు గురి అవ్వడంతో ఉన్న కొద్దిపాటి గదుల్లో ఉంటున్నారు. ఆవరణలో వేసిన నాపరాళ్లు పగిలిపోయాయి. బాలికల హాస్టల్-2లో ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. అక్కడ సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థునులు అసౌకర్యాల నడుమ వసతి పొందుతున్నారు.

● మైలవరంలో బీసీ బాలికల వసతి గృహం భవనం శ్లాబులు పెచ్చులూడి పోతున్నాయి. క్లాస్ రూమ్స్‌లో కూడా శ్యాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో విద్యార్థునులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ల దీస్తున్నారు. మొత్తం 113 మంది విద్యార్థులను ఉన్నారు. మొత్తం 8 బాత్ రూమ్స్‌లో కేవలం రెండు మాత్రమే పని చేస్తున్నాయి. బీసీ బాలుర వసతి గృహంలో 150 మంది ఉన్నాయి. 59 మంది విద్యార్థులు ఉన్న ఈవసతి గృహంలో 10 బాత్ రూమ్స్ ఉన్నాయి. అయితే డోర్స్ సరిగ్గా లేవు.

● రెడ్డిగూడెంలో బీసీ బాలుర వసతిగృహంలో మొత్తం 25 మంది విద్యార్థులు ఉన్నారు. తొమ్మిది టాయిలెట్స్, తొమ్మిది బాత్ రూమ్స్ ఉన్నాయి. వీటిలో 2 మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి. వాటర్ ట్యాంక్ మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉంది. బక్కెట్లతో నీళ్ల తీసుకొని వెళ్లి స్నానాలు చేయాల్సి వస్తుంది. కిటికీల తలుపులు పగిలి ఉన్నాయి.

● విస్సన్నపేట మండలంలో మొత్తం 4 వసతి గృహాలు ఉండగా వాటిలో బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులు రాకపోవడంతో రెండేళ్ల క్రితం మూత పడింది. సోషల్ వెల్ఫేర్ బాలుర వసతిగృహంలో ప్రహరీ గోడ లేకపోవడంతో తరచూ విష కీటకాలు వస్తున్నాయని భయం వేస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. మొత్తం 18 మంది విద్యార్థులు ఉన్నారు. విస్సన్నపేట ఏఎంసీ గోదాం పక్కనే ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహానికి రక్షణ అంతంత మాత్రమే.

● వత్సవాయిలో ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతిగృహంలో నాలుగు బాత్ రూమ్‌లకు తలుపులు లేవు. మరో నాలుగింటికి తలుపులు విరిగిపోయాయి. రెండు మాత్రమే వినియోగించుకుంటున్నారు. శానిటేషన్ సరిగ్గా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదు. వసతి వెనుక భాగంలో భవనం కిటికీల రెక్కలు విరిగిపోవడం వల్ల కోతులు గదుల్లోకి ప్రవేశిస్తున్నట్లు విద్యార్థులు ఆవేదన చెందారు. ఆహారం అందించడంలో వార్డెన్ శ్రద్ధ చూపడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

● జగ్గయ్యపేటలో బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ప్రధాన హాస్టళ్లు ఒకే చోట ఏర్పాటు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ జనరల్, కళాశాల ఎస్సీ విద్యార్థుల వసతి గృహాలు వసతులు, సౌకర్యాల లేమితో కునారిల్లు తున్నాయి. అరు మరుగుదొడ్లు, స్నానపు గదులు సెప్టిక్ ట్యాంకు కుంగిపోవటంతో పనిచేయటం లేదు. అరుబయటే పిల్లలు స్నానాలు చేయాల్సి వస్తుంది. కళాశాల వసతిగృహం దారుణంగా ఉంది. నాలు గేళ్లుగా వినియోగంలోలేని పాత ఎస్టీ హాస్టల్ భవనాన్ని కేటాయించారు. బాత్‌రూంలు డోర్‌లు కాని, మరుగు దొడ్లు కాని జుగుప్సాకరంగా ఉన్నాయి. పేరుకు 24 మంది చేరినా పదిమందిలోపే ఉంటున్నారు. స్నానాలు కూడా పెద్ద పిల్లలు అయి అరు బయట చేయాల్సి వస్తుంది. ఆర్వో ప్లాంట్ చెడిపోవటంతో మునిసి పాలిటి నీరు, బోరు నీరే తాగుతున్నారు.


జగ్గయ్యపేట ఎస్టీ హాస్టల్‌లో పనిచేయని ఆర్వోప్లాంట్


అవనిగడ్డ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో లోపల పెచ్చులూడిపోతున్న ప్రదేశం


మచిలీపట్నం బీసీ వెల్ఫేర్ స్కూల్ కమ్ హాస్టల్‌లో విద్యార్థినుల అవస్థలు

●గన్నవరం మండలంలో బీసీ బాలుర జనరల్, కళాశాల, బాలికల జనరల్, కళాశాల, ఎస్సీ మూడు బాలుర, నాలుగు బాలికల వసతి గృహాలు ఉండేవి. పాలకులు వసతి గృహాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించటంతో శిథిలావస్థకు చేరాయి. గన్నవరం బీసీ వసతి గృహాన్ని పూర్తిగా మూసివేశారు. అక్కడ జనరల్, కళాశాల బాలుర విద్యార్థులు ఉండేవారు. ఆ భవనం శిథిలావస్థకు చేరి పెచ్చులు రాలటంతో మూసివేశారు. ఎస్సీ బాలికల స్పెషల్ వసతి గృహాన్ని కూడా మూసివేయటంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎస్సీ జనరల్ హాస్టల్‌ను మూసివేసి శిథిలావస్థకు చేరిన స్పెషల్ వసతి గృహంలోనే నిర్వహిస్తున్నారు. పెచ్చులు ఎప్పుడు ఊడిపడతాయో దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. ముస్తాబాద బాలికల వసతి గృహం మరుగుదొడ్ల వైపు ప్రహరి గోడ కూలి మూడేళ్లు అవుతుంది. ఆ వైపు గ్రీన్ మ్యాట్ కట్టారు. దావాజీగూడెం వసతి గృహాల్లో పరిశుభ్రత అంతంతమాత్రంగానే ఉంది. కారిడార్‌లు, రూములు శుభ్రం చేయటం లేదు. గొల్లనపల్లి బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి.


గన్నవరం మండలం ముస్తాబాద ఎస్సీ బాలికల వసతి గృహం వద్ద కూలిన ప్రహరీ

రాష్ట్ర స్థాయి ఉత్తమ టీచర్లుగా నలుగురు ఎంపిక

11వ తేదీన అవార్డుల అందజేత

మచిలీపట్నం,నవంబరు9(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు-2024గా ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన నలుగురు టీచర్లను ప్రభుత్వం ఎంపికచేసింది. వీరికి ఈనెల 11వతేదీన జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో జరిగే కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నారు. కృష్ణాజిల్లాకు సంబంధించి ఉయ్యూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గుడి వెంకటరమణ, పామర్రు మండలం ప్రాకర్ల ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న రాయన శివరామప్రసాద్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి జగ్గయ్యపేట మునిసిపాలిటీలోని 20వవార్డులోని జీవీజే జెడ్పీఉన్నత పాఠశాలలో స్కూల్‌అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)గా పనిచేస్తున్న గార్లపాటి చంద్రశేఖర్, విజయవాడ జక్కంపూడిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న కె.నెప్రాలా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోనున్నారు.

గుర్రపుడెక్క గృహోపకరణాలు విక్రయించండి

అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచన

గుర్రపుడెక్కతో తయారు చేసిన గృహోపకరణాల సందర్శన

మచిలీపట్నం/ మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గుర్రపుడెక్కతో తయారు చేసిన గృహోపకరణాలను మార్కెట్‌లో విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. బందరు మండలం చిన్నాపురంలో సృజనాత్మకతతో పనికిరాని గుర్రపుడెక్కతో గృహోపకరణాలు తయారు చేస్తున్న మహిళలను జిల్లా కలెక్టర్ బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి అభినందించారు. శనివారం జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో స్టాల్ వద్ద గుర్రపుడెక్కతో తయారు చేసిన గృహోపకరణాలను సందర్శించారు. టోపీలను మంత్రి మహిళల వద్ద కొనుక్కున్నారు. గుర్రపుడెక్క నుంచి నార ఎలా తయారు చేయాలో తెలుసుకుని మంత్రి స్వయంగా నార తీశారు. ఇందుకు శిక్షణ ఇస్తున్న ఆస్కోకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత కళాకారిణి రీటా బృందాన్ని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యర్థంగా డ్రైయిన్ల నుంచి తొలగించే గుర్రపు డెక్కతో గృహోపకరణాలు తయారు చేసే కేంద్రాన్ని చిన్నాపురంలో ప్రారంభించామన్నారు. గుర్రపుడెక్కతో తయారు చేసే గృహోపకరణాల మార్కెట్‌పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర కలంకారీ వస్త్రాలు, లేపాక్షి కళాఖండాలు, మెప్మా, డీఆర్‌డీఏ సంస్థల మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.


గుర్రపుడెక్కతో తయారు చేస్తున్న గృహోపకరణాలు

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జడ్పీ కన్వెన్షన్ హాలులో శనివారం సూక్ష్మచిన్నమధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుపై యువత పారిశ్రామికవేత్తలతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపులో కలెక్టర్ బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులతో కలసి మంత్రి కొల్లు రవీంద్ర యువ పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జిల్లా పరిశ్రమల మేనేజర్ ఆర్. వెంకట్రావు, ఏపీఎంఎస్ఎంఈ డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి ఫ్యాకల్టీ మెంబర్ స్వప్న, ఈమని అభయకృష్ణ, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి నరసింహులు, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కార్తీకపౌర్ణమి పుణ్యస్నానాలకు ఏర్పాట్లు

కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈనెల 15వతేదీన మంగినపూడిబీచ్‌లో కార్తీకపుణ్యస్నానాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శనివారం కలెక్టర్ బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధరరావుతో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగినపూడి బీచ్‌లో కార్తీక పౌర్ణమిరోజు తెల్లవారు జాము నుంచే పుణ్యస్నానాలు భక్తులు ఆచరిస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.

11నుంచి పాండురంగడి ఉత్సవాలు

ఈనెల 11వతేదీ నుంచి పాండురంగడి ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 13వతేదీన రథోత్సవం జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

పోరాటాలు.. త్యాగాల ఫలం

(5వ పేజీ తరువాయి)

పట్టాభిపై అదేస్థాయిలో వైసీపీమూకలు దాడులకు దిగాయి. 2020, అక్టోబరు-2021 ఫిబ్రవరి, అక్టోబరుల్లో, 2023 ఫిబ్రవరిలో పట్టాభిపై భౌతిక దాడులు జరిగాయి. ఆయన ఇంటిపై రెండుసార్లు దాడిచేసి, ధ్వంసం చేశారు. తప్పుడు కేసులు పెట్టి 25 రోజులు ఆయన్ను రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారు. ఎట్టకేలకు పట్టాభి పోరాటాలను పార్టీ గుర్తించింది. ఆయన్ను కీలకమైన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ చైర్మన్‌గా నియమించింది.

'రావి' త్యాగఫలం

గుడివాడ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రావి వెంకటేశ్వరరావుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఐదేళ్లపాటు గుడివాడలో వైసీపీ నేత, అప్పటి మంత్రి కొడాలి నాని అక్రమాలు, అరాచకాలపై పోరాటాలు చేసిన రావి చివరి నిమిషంలో తన ఎమ్మెల్యే సీటును ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాముకు త్యాగం చేశారు. ఆయన త్యాగానికి పార్టీ గుర్తింపునిచ్చింది.

దూండీ రాకేశ్ కష్టానికి ప్రతిఫలం

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దూండీ రాకేశ్ సైతం గత ఐదేళ్లలో పార్టీ కోసం కష్టపడ్డారు. ఆయనపైనా వైసీపీ మూకలు భౌతిక దాడులు చేశాయి. తప్పుడు కేసులు బనాయించాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులను ఏకంచేసి, వారిని టీడీపీ ఓటుబ్యాంకుగా మలచడంలో రాకేశ్ ఎంతో కృషి చేశారు.

గురుమూర్తికి గుర్తింపు

తోట్లవల్లూరుకు చెందిన బీసీ నాయకుడు వీరంకి గురుమూర్తి సైతం పార్టీ కోసం ఎన్నో పోరాటాలు చేశారు. టీడీపీ యువనేత లోకేశ్‌ను తోట్లవల్లూరు పోలీసుస్టేషన్‌లో నిర్బంధించినప్పుడు, చంద్రబాబు అరెస్టు సమయంలో ఆందోళనలు చేసినందుకు గురుమూర్తిపై కేసులు నమోదు చేసి, ఆయన్ను ఏ1గా ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలతో సమావేశాలు పెట్టి, వారిని పార్టీవైపు ఆకర్షించడంలో గురుమూర్తి కృషి ఉంది. ఈయనకు గౌడ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించింది.

రఘురామరాజు కృషితో..

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా నియమితులైన గొట్టుముక్కల రఘురామరాజు టీఎన్‌టీయూసీలో పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన కార్మికుల సమస్యలపై పోరాటాలు చేశారు. వైసీపీ హయాంలో ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో పోరాటాలు చేసి రాష్ట్రవ్యాప్తంగా పేరు సంపాదించారు.

పార్టీ సేవలో దేవదత్

తిరువూరు నియోజకవర్గానికి చెందిన శావల దేవదత్ పార్టీ కోసం ఐదేళ్ల నియోజకవర్గంలో శ్రమించారు. ఆయనకు చివరి నిమిషంలో సీటు దక్క లేదు. కొలికపూడి శ్రీనివాసరావు కోసం ఆయన సీటును త్యాగం చేశారు.

విధేయుడిగా గోపాలకృష్ణ

నాటక అకాడమీ చైర్మన్‌గా నియమితులైన గుమ్మడి గోపాలకృష్ణ టీడీపీకి విధేయుడిగా గుర్తింపు పొందారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ వైసీపీ అరాచకాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఎండగడుతూ వచ్చారు. అలాగే, మచిలీపట్నానికి చెందిన బీజేపీ నేత మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ బాధ్యతలు అప్పగించారు.

శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి

ఇబ్రహీంపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొండపల్లి మాతా నర్సింగ్ హోమ్‌లో శస్త్ర చికిత్స వికటించి చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామానికి చెందిన దూలం మాధవి (25) అనే యువతి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ కొండపల్లి మాతా నర్సింగ్ హోమ్‌లో చికిత్స నిమిత్తం జాయిన్ అయ్యింది. కడుపులో కణిత వల్లే నొప్పి అని చెప్పి వైద్యుడు దేవదాస్ రెడ్డి ఆమెకు శస్త్ర చికిత్స చేశాడు. అయితే అది కాస్త వికటించడంతో ఆమెను విజయవాడలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్ష చేసిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదు. ఈ విషయంపై డాక్టర్ దేవదాస్ రెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా పేషెంట్ ఆపరేషన్ ట్రెస్ వల్లే మరణింది తప్ప ఆపరేషన్ వికటించి కాదు అని చెప్పారు. తన కొడుకును కోల్పోయింది కూడా అదే కారణం చేత అని ఆయన వివరించారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకుందాం

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ప్రారంభంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు



గన్నవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత సంఘటితమై ముందుకు సాగాలని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. విద్యా రంగంపై జరిగే కుట్రను ఎప్పటికప్పుడు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. గన్నవరం రోటరీక్లబ్ ఆడిటోరియంలో షేక్ సాబ్జి వేదికపై కృష్ణాజిల్లా స్వర్ణోత్సవ మహాసభలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడారు. గన్నవరం ఉద్యమాల పురిటిగడ్డ అని, ఉపాధ్యాయ ఉద్యమాలను ఇక్కడ ఉగ్గుపాలుగా ఊపిరిగా అలవాటు గుర్తుచేశారు. ప్రజా నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ స్ఫూర్తితో ఎర్రజెండా ప్రజా పోరాటాలు సాగిస్తూనే ఉందన్నారు.

దుర్గగుడిలో ఆ విభాగాలకు భలే డిమాండ్

(5వ పేజీ తరువాయి)

ఉండే సీట్లలోనే కొనసాగుతున్నారు. దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కొద్దిరోజుల క్రితం రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలకు ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారు. ఆయా దేవస్థానాల్లో ఉండే విభాగాల్లో ప్రతి మూడు నెలలకోకసారి అధికారులు, సిబ్బందిని అంతర్గతంగా మార్చాలని ఆదేశాలిచ్చారు. దీంతో తమకు ప్రధానాలయంలో గానీ, స్టోర్స్‌లో గానీ పోస్టింగ్ ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇక్కడ పనికాదని తెలిశాక వివిధ మార్గాల్లో సిఫార్సులు చేయిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఎందుకంత పోటీ..?

ప్రధానాలయం, స్టోర్స్ విభాగాలను ఉద్యోగులు బలంగా కోరుకోవడానికి వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆలయానికి వచ్చే వీఐపీలు, ప్రముఖుల దర్శన, ఆశీర్వచన వ్యవహారాలను ప్రధానాలయం సిబ్బంది చూస్తారు. దీనివల్ల ప్రతిఫలంతో పాటు పరపతి పెరుగుతుంది. ఆలయ పోటులో తయారయ్యే ప్రసాదాల్లో వినియోగించే సరుకులను స్టోర్స్ విభాగం కొనుగోలు చేస్తుంది. వాటి సరఫరాను కాంట్రాక్ట్‌కు ఇచ్చినప్పటికీ నాణ్యత లేని సరుకులను ఆయా సంస్థలు సరఫరా చేస్తాయి. ఈ విషయంలో స్టోర్స్‌లోని సిబ్బంది రాజీపడటంతో ముడుపులు బలంగా ముడతాయి.

సమూలంగా మారిస్తేనే..

ఇంద్రకీలాద్రిపై కొన్నాళ్లపాటు అంతర్గత బదిలీలకు అర్థం వేరుగా ఉండేది. బదిలీలు జరిగినట్టుగా చూపించినా ఉద్యోగులు మాత్రం అదే సీట్లలో ఉండేవారు. తర్వాత అంతర్గత బదిలీల్లో సీట్లు కదిలినప్పటికీ తిరిగి మూడు, ఆరు నెలల తర్వాత మళ్లీ పాత సీట్లలోకి వచ్చేవారు. ఇతర దేవస్థానాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చిన వారికి ప్రాధాన్యమైన సీట్లు దక్కకుండా, స్థానికత ఉన్న ఉద్యోగులు చక్రం తిప్పుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. అలాగే, ఇక్కడి నుంచి బదిలీ అయిన ఉద్యోగులు ఏదో ఒకలా పైరవీలు నడుపుకొని తిరిగి డిప్యూటేషన్లపై ఇంద్రకీలాద్రికి వస్తున్నారు. దీంతో వివిధ దేవస్థానాల నుంచి వచ్చిన సిబ్బంది ఇంద్రకీలాద్రిపై పనిచేయడానికి విముఖత చూపిస్తున్నారు. ముఖ్యంగా ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఉన్న సిబ్బందిపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగుల సర్వీసు వ్యవహారాలకు సంబంధించిన ఫైళ్లన్నీ ఈ విభాగం నుంచే అధికారుల టేబుళ్లపైకి వెళ్తుంటాయి. కొన్ని ఫైళ్లను ఈ విభాగంలోని సిబ్బంది తొక్కిపెట్టి ఉంచుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నాడు ఈ విభాగాలను శాసించిన అధికారులకు శిష్యులుగా ఉన్నవారు ఇక్కడ పనిచేస్తుండటంతో పాతకాల పద్ధతులే నడుస్తున్నాయని కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. ఫలితంగా అంతర్గత బదిలీల్లో ఉద్యోగులకు సమన్యాయం జరగడం లేదన్న భావన కొంతమందిలో ఉంది. దేవస్థానంలో పనిచేసే ప్రతి ఉద్యోగినీ మొత్తం అన్ని విభాగాలకు బదిలీ చేసినప్పుడే అందరికీ సమన్యాయం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా, శనివారం జరిగిన అంతర్గత బదిలీల్లో తొమ్మిది మందికి స్థానచలనం కలిగింది.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122,131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 565

20న మరకత లింగ శివాలయం ప్రతిష్ఠ

హనుమాన్‌జంక్షన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): బాపులపాడు ధర్మకోనేరు చెరువు గట్టుపైన గ్రామస్థులు రూ.3 కోట్లతో నిర్మించిన భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జునస్వామి దేవస్థానం ప్రతిష్ఠా మహోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 20న బ్రహ్మసూత్ర మరకత లింగం(ఆకుపచ్చ శివలింగం)తో పాటు వివిధ దేవతామూర్తుల ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ఠ నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు గూడవల్లి చిన్నా, వీరమాచనేని నాగయ్య, కొల్లి వెంకట్రావు తెలిపారు. మైలవరంలో గ్రానైట్ రాయితో తయారు చేయించిన ధ్వజ స్తంభం కూడా సిద్ధమైందని తెలిపారు. కోలాటం, భజన బృందాల మధ్య ధ్వజస్తంభానికి పూజలు చేసి ఆలయానికి ఆదివారం తీసుకువస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



పెనమలూరు-చోడవరం రహదారి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

పెనమలూరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): 'గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రోడ్లు బాగుపడితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది.' అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శనివారం ఆర్‌అండ్‌బీ నిధులు రూ.కోటిన్నరతో పెనమలూరు-చోడవరం రహదారికి ఆయన శంకుస్థాపన చేశారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా, టీడీపీ నేతలు కోయ ఆనంద్‌ప్రసాద్, కలపాల శ్రీధర్, మారుపూడి ధనకోటేశ్వరరావు, సర్పంచ్‌లు లింగాల భాస్కరరావు, కాకర్ల వెంకటరత్నం, దొండపాటి సురేష్, బాలకోటేశ్వరరావు, బోస్, శేషమాంబ, కృష్ణవేణి, తోటకూర భాస్కరరావు, వెలిసెల రఘు పాల్గొన్నారు.

ధన్వంతరి జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించే భగవాన్ ధన్వంతరి జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను పెనమలూరు నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు ఆహ్వానించారు. వణుకూరు సురేష్, ఆకునూరు సుబ్బారావు, ఆకునూరు బసవరాజు తదితరులు ఉన్నారు.



గన్నవరం విమానాశ్రయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఘనస్వాగతం

గన్నవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అమెరికా పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఘనస్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి ఇండిగో విమానంలో శనివారం రాత్రి ఆయన ఇక్కడికి వచ్చారు. భారీ సంఖ్యలో కూటమి నేతలు, అభిమానులు విమానాశ్రయానికి వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. 15రోజుల పాటు అమెరికాలో ఆయన పర్యటించారు. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను, ఎన్నారైలను ఆయన కోరారు. గన్నవరం ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతానన్నారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు. మాదల సాంబశివరావు, తుమ్మల లక్ష్మణరావు, గూడవల్లి నర్సయ్య, దొంతు చిన్న, గుజ్జర్లపూడి బాబూరావు, ఆళ్ల గోపాలకృష్ణ, వై.పుల్లయ్యచౌదరి, గుత్తా శివరామకృష్ణ, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, గణేష్, యనమదల అజయ్, కొల్లా ఆనంద్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి పనులు



కంకిపాడులో మొక్కలు నాటుతున్న ముప్పా రాజా

కంకిపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 'వైసీపీ ఐదేళ్ల పాలనో రాష్ట్రం అధఃపాతాళానికి చేరింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోంది. గ్రామాల్లో రూ.4,500 కోట్లతో రహదారులు, డ్రెయినేజీల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.' అని టీడీపీ, జనసేన పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా అన్నారు. మండలంలో శనివారం ముప్పా రాజా జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కంకిపాడులో మొక్కలు నాటారు. బోయిన నాగరాజు, సుంకర శివ, పచ్చిపాల శేఖర్, గుడివాడ మల్లి, ఓంకార్, ఆర్యన్ ప్రసాద్, జక్కా రఘు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహ ధ్వంసం పిరికిపంద చర్య

● వైసీపీ పెనమలూరు ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి



వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న వైసీపీ పెనమలూరు ఇన్‌చార్జి దేవభక్తుని చక్రవర్తి

ఉయ్యూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో వైఎస్సార్ విగ్ర హం ధ్వంసం చేయడం నీతి మాలిన, పిరికి పంద చర్య అని వైసీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విగ్రహానికి చక్ర వర్తి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. త్వరలో వైఎస్సార్ విగ్రహం పునఃప్రతిష్ఠిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాల మాజీ చైర్మన్ జంపాన కొండలరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు. పట్టణ, రూరల్ ఎస్సైలు విశ్వనాథ్, సురేశ్‌బాబు, సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడతాం

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నండూరి శ్రీనివాసరావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అధినాయకత్వం సూచనతో అందరినీ కలుపుకెళ్లి ప్రజా సమస్యలపై పోరాడతామని ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళతామని, కాంగ్రెస్ బాపులపాడు మండల అధ్యక్షుడు నండూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పెడనలో ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూజివీడు రైల్వేస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ తీసివేయడం, కరెంటు చార్జీల భారం సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా.. అందరినీ కలుపుకొని పోరాటం చేయాలని, రైల్వేరిజర్వేషన్ కౌంటర్ తీసివేయడంపై ఎంపీ బాలశౌరిని కలిసి తెలియజేయాలని సూచించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

కౌంటర్ క్లోజ్!

నూజివీడు రైల్వే స్టేషన్‌లో నాలుగు నెలల కిందట రిజర్వేషన్ కౌంటర్ మూసివేత.. ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



నూజివీడు రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ మూసేసినట్టు నోటీసు



(ఆంధ్రజ్యోతి-హనుమాన్‌జంక్షన్): నూజివీడు రైల్వేస్టేషన్‌లో ఈ ఏడాది జూన్ 14న రిజర్వేషన్ కౌంటర్ మూసేయడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంది. కరోనా తరువాత రైల్వే శాఖ సమూల మార్పులు చేసిన నేపథ్యంలో ఇక్కడ రిజర్వేషన్ కౌంటర్‌ను రద్దు చేశారు. టికెట్ కౌంటర్‌ను కూడా అవుట్ సోర్సింగ్‌కు అప్పగించారు. ఇదివరకు దూర ప్రాంతాలు ప్రయాణించేవారంతా ఇక్కడి రిజర్వేషన్ కౌంటర్‌లో టికెట్ బుక్ చేసుకునేవారు. తత్కాల్ సౌకర్యం కూడా ఉండేది. రిజర్వేషన్ విధానం ఆన్‌లైన్ అమలు చేయడంతో దాని మీద అవగాహన లేనివారికి ఇబ్బందిగా మారింది. స్టేషన్ చుట్టుపక్కల పూర్తిగా గ్రామీణ ప్రాంతం కావడంతో ప్రజలకు ఆన్‌లైన్ మీద అవగాహన లేక ఇబ్బందిపడుతున్నారు. ఆన్‌లైన్ మీద అవగాహన లేని వారు గుడివాడ, ఏలూరు, విజయవాడ స్టేషన్లకు వెళ్లి రిజర్వేషన్ టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. రిజర్వేషన్ కౌంటర్ ఉన్నపుడు రోజూ రూ.లక్ష ఆదాయం వచ్చేది. రిజర్వేషన్ కౌంటర్ తీసేసి ఆన్‌లైన్ చేయడంతో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విశాఖపట్నం, రాయగడ, హైదరాబాద్, కాకినాడ, తిరుపతి, ప్రాంతాలకు ఇక్కడి నుంచి రోజూ సుమారుగా 250 మంది ప్రయాణికులు వెళుతుంటారు. అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లే కావడంతో తప్పనిసరిగా రిజర్వేషన్ చేసుకోవాలి. రిజర్వేషన్ కౌంటర్ తిరిగి పునరుద్ధరిస్తే ప్రయాణికులకు ఉపయుక్తంగా, రైల్వే శాఖకు ఆదాయం పెరుగుతుందని ప్రజలు అంటున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి



నూజివీడు రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ తీసేయడంతో చాలా ఇబ్బందిగా ఉంది. ఫోన్‌లో యాప్ ద్వారా రిజర్వేషన్ చేసుకోవడం తెలియడం లేదు. ఆన్‌లైన్‌లో టికెట్ రాకపోతే గుడివాడ, ఏలూరు, విజయవాడ వెళ్లాల్సి వస్తోంది. రైల్వేశాఖకు ఆదాయాన్ని సమకూరుస్తున్న ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. **-గార్లంక శ్రీనివాసరావు, బొమ్ములూరు**

రిజర్వేషన్ కౌంటర్ తెరవాలి



నూజివీడుకు ఈ రైల్వేస్టేషన్ 25 కి.మీ దూరంలో ఉంది. ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఈ స్టేషనే ఆధారం. నూజివీడు పరిసర ప్రాంత ప్రజానీకానికి, ఉత్తరాంధ్ర జిల్లాలకు అధికంగా ప్రయాణించే వారంతా ఈ స్టేషన్‌లోనే ఎక్కుతారు. రిజర్వేషన్ కౌంటర్ లేక చాలా ఇబ్బందిగా ఉంది. రిజర్వేషన్ బుకింగ్ సౌకర్యం ఉంటే ఆటోడ్రైవర్లకు ఉపాధి దొరుకుతుంది. రిజర్వేషన్ కౌంటర్‌ను మళ్లీ తెరవాలి. **- కె.హనుమంతు, ఆటోడ్రైవర్, జంక్షన్**

జీవీ రమణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



ఉయ్యూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జీవీ రమణ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ విద్యాదినోత్సవం పురస్కరించుకుని సోమవారం విజయవాడ ఏకన్వెన్షన్‌లో నిర్వహించే కార్యక్రమంలో రమణ అవార్డు అందుకోనున్నారు.

చిల్లీస్ ఫ్యామిలీ రెస్టారెంట్ A/c

ఇండియన్ ఆయిల్ బంక్ ప్రక్కన, గంగూరు

బిర్యాని ప్రియులకు శుభవార్త!

కార్తీకమాసం సందర్భంగా రేపటి నుండి రేట్లు తగ్గించడమైనది.

మినీ బిర్యాని 125/- ఫుల్ బిర్యాని 225/- ఫ్యామిలీ ప్యాక్ బిర్యాని 575/-

కంఠంనేని రాధాకృష్ణ, ప్రొప్రయిటర్

✆ 62623 37676, 95152 52345, 97039 25555

అతి తక్కువ కాలంలో అందరి అభిమానాన్ని పొంది సేవలు అందిస్తున్న

రియా సూపర్ స్పెషాలిటి ఆర్థో హాస్పిటల్

5వ రోడ్, తులసీనగర్, పంటకాలువ రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007.

- ప్రతి పేషెంట్ పై ప్రత్యేక శ్రద్ధ. అవసరం మేరకే పరీక్షలు.
- అన్ని రకాల దీర్ఘ కాల నొప్పులకు అత్యాధునిక శాస్త్రీయ పద్ధతులతో చికిత్స.
- పేద మధ్యతరగతి వారికి అందుబాటులో అన్ని ఆర్థోపెడిక్ వైద్య సేవలు.

24/7 ACCIDENT & EMERGENCY CARE

డా॥ కాట్రగడ్డ సాయి కృష్ణ M.S (Ortho) D.N.B (Ortho) Fellow in Pediatric Orthopedics (Ganga Hospital, Coimbatore) Ex Consultant at NRI Hospital

Any Emergency / 72870 71111

ప్రజలకు అందుబాటులో ఉండండి



ఉంగుటూరు పీహెచ్‌సీలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గీతాబాయి

ఉంగుటూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల(పీహెచ్‌సీ)లో పనిచేసే వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలందించాలని, సమయపాలన పాటించాలని, నిబద్ధత, అంకితభావంతో విధులను నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి(డీఎంహెచ్‌వో)డాక్టర్ జి.గీతాబాయి సూచించారు. ఉంగుటూరు, ఇందుపల్లి పీహెచ్‌సీలను శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఇందుపల్లి, ఉంగుటూరు పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీచేశారు. రోగులపట్ల ప్రేమతో మెలగాలన్నారు. ఉంగుటూరు ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ నెల 14నుంచి ప్రారంభించనున్న క్యాన్సర్, ఆర్‌బీఎస్‌కే ఆరోగ్య స్ర్కీనింగ్ పరీక్షలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఉంగు టూరు, ఇందుపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు కె.భవాని, కె.వాణి, బి.శిరీష, వీవీ సుబ్బారావు పాల్గొన్నారు.



తాడిగడప వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి పూలు తీసుకెళుతున్న భక్తులు

వేంకటేశ్వరస్వామికి పుష్పయాగం

పెనమలూరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కార్తీక శుద్ధ అష్టమి శ్రావణ నక్షత్రం సందర్భంగా తాడిగడప శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని ఆలయంలో స్వామికి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించారు. 18రకాల పుష్పాలతో యాగం చేశారు. శనివారం ఉదయం నాలుగున్నరకు స్వామి సుప్రభాత సేవతో ప్రారంభించి తోమాలసేవ, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన, పంచగవ్యప్రాశన, అగ్నిప్రతిష్ఠ, విశేష హోమాలు నిర్వహించారు.

11వేల తమలపాకులతో సహస్రనామార్చన



దావాజీగూడెంలో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

గన్నవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దావాజీగూడెం రామాలయంలో స్వామికి విశేష పూజలు జరిపారు. కార్తీకమాసం శనివారం శ్రావణ నక్షత్రం సందర్భంగా ఉపాలయంలోని ఆంజనేయస్వామికి 11వేల తమలపాకులతో సహస్రనామార్చన చేశారు. ఆలయ అర్చకుడు రామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

వేధిస్తున్న భర్త, అత్తమామలపై కేసు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యను వేధిస్తున్న భర్త, అతనికి సహకరిస్తున్న అత్తమామలపై శనివారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. 'బాపులపాడు గ్రామానికి చెందిన దారపురెడ్డి అరుణతారకు సూళ్లూరుపేటలో ఉంటున్న ఆరేపల్లి లోకేశ్‌రావుకు 2010లో వివాహమైంది. వీరికి బాబు ఉన్నాడు. వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యను మానసికంగా, శారీరకంగా లోకేశ్‌రావు వేధిస్తున్నాడు.' అని అరుణతార ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.సురేష్ తెలిపారు.

ఫ్లాట్లు ఇస్తానని మోసం చేసిన వ్యక్తికి రిమాండ్

ఉయ్యూరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఖాళీ స్థలాలు డెవలప్‌మెంట్‌కు తీసుకుని ఫ్లాట్లు నిర్మించి ఇస్తామని పలువురిని నమ్మించి మోసం చేసిన పద్మావతి కనస్ట్రక్షన్స్ అధినేత జాలాది సత్యనారాయణను శనివారం అరెస్టు చేసి ఉయ్యూరు కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి ఈనెల 22వరకు రిమాండ్ విధించినట్టు సీఐ టీవీవీ రామారావు తెలిపారు. 'జాలాది సత్యనారాయణ కొన్నేళ్ల క్రితం సంస్థను ప్రారంభించి అపార్ట్‌మెంట్లు నిర్మిస్తానని పలువురి దగ్గర ఖాళీ స్థలాలు డెవలప్‌మెంట్‌కు తీసుకున్నాడు. నిర్మాణం పూర్తిచేయకుండానే ఫ్లాట్లు విక్రయించాడు. ఒక్కోఫ్లాటును ఇద్దరి ముగ్గురికి కాంట్రాక్టు రాసి డబ్బు తీసుకున్నాడు. కొంతమంది వద్ద వడ్డీకి లక్షల రూపాయలు తీసుకుని చెల్లించకుండా ఏడాది పైనుంచి కన్పించడం లేదు. బాధితుల ఫిర్యాదుతో గండిగుంటలో అరెస్ట్‌చేసి న్యాయాధికారి శ్రీహరి ఎదుట హాజరుపరిస్తే రిమాండ్ విధించారు.' అని సీఐ తెలిపారు.

పెద్దల విద్యపై శిక్షణ

ఉయ్యూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో చదువుకోని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక, డిజిటల్, ఆర్థిక విద్య అందించేందుకు సోమవారం శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు తెలిపారు. మండలంలో 320మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్యనందించుటకు 32 మంది విద్యా వలంటీర్లను నియమించామన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» గృహ ప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ యనమలకుదురు శివాలయం దగ్గరలో గ్రూప్ హౌస్ నందు సింగిల్ రూమ్ పోర్షన్ 12 లక్షలు, 2 BHK 33L, పెంట్ హౌస్ 2 BHK 30L మరియు 22L కలవు. ✆ 92909 85522, 99630 72609. AJB -194287

» 14 లక్షలకే మురళీనగర్‌లో సింగిల్ బెడ్ రూమ్, 21 లక్షలకే దేవీనగర్‌లో 2 B/R, 27 లక్షలకే యనమలకుదురులో 2 B/R, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర: 93810 60509. AJB -194335

» 3 BHK FLAT EAST FACING SRINIVAS NAGAR BANK Colony For SALE READY To Occupy ✆ 88850 07677, 88855 05566. AJB -921

» పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, 2 BHK, 3 BHK ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం, గృహ ప్రవేశానికి సిద్ధం. సంప్ర. 76740 82458 AJB - 279

» New 3 BHK Ready to occupy 1800 sft. Luxury Flats at Vijayalakshmi Colony, Mahanadu Road with wood work and all amenities ✆ 94405 28023 AJB -326

» ప్రసాదంపాడు మెయిన్‌రోడ్డు దగ్గర న్యూ 3 B/R ఫ్లాట్ 1 ఫ్లోర్ ఒక్కరికే 1500 Sft. 65 లక్షలు, విద్యాధరపురం, RTC వర్క్‌షాపు మెయిన్‌రోడ్డు ఫేసింగ్‌లో 2BR 50 లక్షలు, 3BR 70 లక్షలు. 93810 60509 AJB - 194322

» తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3 BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.,) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. USD : 135 చ.గ. ✆ 92464 95388 AJB - 298

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413 AJB-194086

PLOT FOR SALE

» AP, రాజధాని అమరావతిలో నేషనల్ హైవే & న్యూ సచివాలయానికి దగ్గర అమరావతి రోడ్ ప్రక్కన, కంతేరులో CRDA గేటెడ్ కమ్యూనిటీలో చ.గ. రూ. 25000/- కే. లోన్ సౌకర్యం. ✆ 99859 40379 AJB -194274

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 73372 42575 AJB -90

VEHICLE FOR SALE

» Model - 2012, Mercedes E 220, Diesel Topend Automatic, immaculate Condition, Just Like Brand New, with Zero Repair Cont: 77999 33888 AJB - 194334

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940 AJB-194100

HOUSE FOR SALE

» పెనమలూరు బస్టాప్‌కి దగ్గర, ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. బందరురోడ్డుకి వాకబుల్‌లో ఈడుపుగల్లు నందు 200 గ .ప్లాటు అమ్మబడును ✆ 93933 39929, 90324 01872 AJB -299

REAL ESTATE

» మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో పొలములు, ఇండ్లు, స్థలములు అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి: Ph: 94403 47806 AJB -194368

» రిషి కన్సల్టెన్సీ : విజయవాడలో అపార్ట్‌మెంట్స్, ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్, అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించగలరు. సెల్ : 73969 11007 AJB - 194284

» కరెన్సీ నగర్, కనకదుర్గ కాలనీ, గణేష్‌నగర్ కాలనీ, RTC కాలనీలో తూర్పు ఫేసింగ్ 300 గజాల స్థలం లేదా హౌస్ అమ్మదానికి ఉంటే డైరెక్ట్ ఓనర్స్ నన్ను సంప్రదించగలరు. నో బ్రోకర్స్ ప్లీజ్. Contct : విజయభాస్కర్ 81431 90531 AJB - 194281

LAND FOR SALE

» ఆగిరిపల్లి దగ్గర శోభనాపురం ఊరి మధ్యలో 57 1/2 సెంట్లు మామిడి తోట, టేకు మొక్కల పొలం అమ్మబడును. వివరములకు ✆ 94401 85256 AJB -834

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను అనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418 AJB -194121

BUILDING & CONSTRUCTION

» కమర్షియల్ బిల్డింగ్ & అపార్టుమెంట్స్ డెవలప్‌మెంట్స్/ వర్క్ కాంట్రాక్టులు, అనుభవం కలిగిన ఇంజనీర్ల పర్యవేక్షణలో చేయబడును. ✆ 88850 07677, 88855 05566. AJB -922

OLD AGE HOME

» శబరి ఓల్డ్ ఏజ్ హోమ్ : వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణముతో కూడిన వృద్ధాశ్రమం. సంప్ర. 99669 38969, 90304 76868 AJB-194303

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136 AJB - 194092

FOR SALE

» 2 షాపులు అమ్మకం: VJA ఏలూరు రోడ్ మారుతీనగర్ BSNL ఆఫీస్ వెనుక సర్దార్ పటేల్ రోడ్‌లో G/F 2 షాపులు రోడ్ ఫేసింగ్‌తో 35 లక్షలకే అమ్మకం. ✆ 95029 58958 AJB -332

» విజయవాడ, కామయ్యతోపు, బందరురోడ్ ఫేసింగ్‌తో 200 S.ft గల 15 వేలు అద్దె వచ్చు కమర్షియల్‌షాపు అమ్మకమునకు కలదు. ✆ 98481 13180, 92464 13180. AJB -4607

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గలలో న్యూ 3 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.2లో అమ్మకం ✆ 80746 23884, 83176 37676 AJB -194364

CHANGE OF NAME

» I Called ABDUL SAKINA BEE (old Name) to SAKINA BEE (New Name) W/o Abdul Shukoor, Resident of D.No. 13-15/1, GF/1, Sri Lakshmi Narasimha Residency, Tadigadapa Donka Road, Yanamalakuduru, Vijayawada Rural NTR District. A.P., I have Changed my name SAKINA BEE W/o Abdul Shukoor, Here after my name as known as SAKINA BEE AJB - 225652

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818 AJB - 194367

» సింగ్‌నగర్ మరియు సిటీలోని అన్ని ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అనుభవం బట్టి జీతం. ఒంటరి వారికి వసతి. సంప్ర. 92472 71222, 96423 13999 AJB - 589

» కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (M) & లేడీ క్లర్క్స్ కావలెను. Qlf. 10th, ప్రియాంక ఫైనాన్స్, కోదండ రామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ. ✆ 98488 39877 AJB -280

TO-LET COMMERCIAL

» సూరంపల్లి - నూజివీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 8,400 S.Ft. 3 స్టేర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు అద్దెకు సంప్ర. 94401 74206, 98854 61108 AJB - 194317

TO - LET

» గవర్నమెంట్ ఐ.టి.ఐకు ఎదురుగా ఉన్న నెల్సన్ మండేలా పార్కు రోడ్డులోని జయప్రకాష్ నగర్, 3వ లైను నందు రెండవ అంతస్తులో 3 BHK ఇండిపెండెంట్ హౌస్, కారు పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 94410 72008 AJB -194288

» కామయ్యతోపు సెంటర్, కానూరు ఆర్చ్ ప్రక్కన తాళ్ళ రోశయ్య గారి రోడ్‌లో VBR టవర్స్ నందు, 4వ ఫ్లోర్‌లో W/F, 3 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. ✆ 88864 63083 AJB -194286

» విజయవాడ, ఆటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : 96181 26161 AJB - 194278

» VJA ఏలూరు రోడ్, కొత్త వంతెన సెంటర్ దుర్గా అగ్రహారం కాట్రగడ్డవారి వీధిలో D.No. 30-13/1 - 14లో 3 B/R ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్ A/C లు, గీజర్స్‌తో అద్దెకు. 94409 93388. AJB - 4669

WATERPROOFING

» శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ : L & T టెక్నీషియన్స్‌చే శ్లాబ్స్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూమ్ లీక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. సెల్ : 9000 100 578 AJB-194289

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

GST 5%

రూ. 290/-

1 టౌన్ : 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




సభలో ప్రసంగిస్తున్న మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్



సభలో ప్రసంగిస్తున్న స్పైస్ జెట్ సీఎండీ అజయ్ సింగ్ తదితరులు



సీ.. ఫ్లై.. ఫుల్ జోష్



విజయవాడ పున్నమీఘాట్ నుంచి శ్రీశైలం పాపనాశనం వరకు నిర్వహించిన సీ ప్లేన్ డెమో లాంచ్ విజయవంతమైంది. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి దుర్గేశ్ అందులో ప్రయాణించారు. పైనుంచి కృష్ణాతీరం, సహజ సంపద చూసి అబ్బురపడ్డారు. ప్రతి ఒక్కరూ ఈ నయనానందాన్ని పొందాలన్నారు.





నీటిలో టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న సీ ప్లేన్



జ్యోతి వెలిగిస్తున్న సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్, టికెట్ తీసుకుంటున్న సీఎం



సీ ప్లేన్‌లో ప్రయాణిస్తున్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్, మంత్రి దుర్గేశ్



సీ ప్లేన్ వద్దకు వస్తున్న ఎంపీ శివనాథ్ (చిన్ని)


నీటి సంఘాలకు ఎన్నికళ

సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 13న ఓటర్ జాబితాను విడుదల చేసి 20న నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు ఎన్నికలు జరగ్గా రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు హయాంలో ఒకసారి జరిగాయి. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను రద్దు చేయడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో నాలుగోసారి ఈ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలోని రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

నాలుగోసారి ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం

- ఉమ్మడి జిల్లాలో ఎన్ఎస్ఆర్ కింద 17 డీసీలు, 106 నీటి వినియోగ సంఘాలు
- డెల్టాలో 32 డీసీలు, 220 నీటి సంఘాలు
- సిద్ధమవుతున్న ఓటర్ల జాబితా

నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కౌంట్‌డౌన్ మొదలవుతోంది. అధికారులు ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం కారణంగా జాబితాలను మొత్తం సవరించుకుని సరికొత్తగా తయారు చేసుకోవాల్సి వస్తోంది. నీటి సంఘాల ఎన్నికలకు ఈనెల 20న నోటిఫికేషన్ వెలువడనుంది. ముందుగా ఓటర్ల జాబితా సవరణలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు 29 రోజుల షెడ్యూల్‌ను జలవనరుల శాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేసింది. జలవనరుల శాఖకు అనుబంధంగా ఉండే సాగునీటి వ్యవస్థను ముక్కచెక్కలు చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో 1997లో అప్పటి సీఎం చంద్రబాబు వివిధ రాష్ట్రాల్లోని సాగునీటి వ్యవస్థలపై అధ్యయనం చేయించి ఒక చట్టాన్ని తెచ్చారు. రాష్ట్రంలో రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టాన్ని రూపొందించారు. అదే ఏడాది మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. తర్వాత 2008లో సీఎంగా ఉన్న వైఎస్ఆర్ చట్టానికి కొన్ని సవరణలు చేసి ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత 2015లో ఈ ఎన్నికలు జరిగాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ నీటి సంఘాలకు, ప్రాజెక్టు కమిటీలకు 6 నెలల పదవీకాలం ఉండగానే 2020లో రద్దు చేసింది. తర్వాత సాగునీటి సంఘాల ఊసు ఎత్తలేదు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం ప్రాజెక్టు కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి జలవనరుల శాఖ ప్రత్యేక అధికారులను నియమించింది. ఓటర్ల జాబితా సవరణ, ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 13న ఓటర్ల జాబితాను విడుదల కానుంది. పొలం సాగులో ఉండి, సర్వే నంబర్, పాస్‌పుస్తకం ఉంటే ఆ రైతును ఓటరుగా పరిగణిస్తారు. ఈ పరిణామంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీ, మధ్యతరహా, సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థలున్నాయి. వీటన్నింటికీ త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి.




మునేరు నది

ఇదీ స్వరూపం

భారీ నీటిపారుదల వ్యవస్థ

ఉమ్మడి కృష్ణాడెల్టాలో 7లక్షల 72వేల 538 ఎకరాల ఆయకట్టు ఉంది. లక్షా 54వేల 150 ఎకరాల ఆయకట్టు విభజిత ఏలూరు జిల్లాలో ఉంది. ఈ మొత్తం డెల్టా పరిధిలో 34 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 218 నీటి వినియోగదారు సంఘాలున్నాయి. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో 9 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 49 నీటి వినియోగదారు సంఘాలుండగా, విభజిత కృష్ణా జిల్లాలో 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 169 నీటి వినియోగదారు సంఘాలున్నాయి. ప్రధాన కార్యాలయం విజయవాడలో ఉంది.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ భారీ నీటిపారుదల వ్యవస్థలోకి వస్తుంది. ఇందులో మొత్తం 2 జోన్లుంటాయి. దీని పరిధిలో 3లక్షల 62వేల ఎకరాల ఆయకట్టు ఉంది. దీనికో ప్రాజెక్టు కమిటీ, 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 106 నీటి వినియోగదారు సంఘాలుంటాయి. ప్రధాన కార్యాలయం నూజివీడులో ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్టీఆర్ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ రెండు జోన్లుగా ఉంటుంది. జోన్-2లో జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామలో సగభాగం ఉండగా, జోన్-3లో నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామలో మరికొంత భాగం ఉన్నాయి. నీటి సంఘాలకు ఎన్నికైన సభ్యులు నీటి వినియోగ సంఘాల అధ్యక్షులను ఎన్నుకుంటారు. ఈ నీటి వినియోగ సంఘాలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటారు. ఈ డీసీలన్నీ కలిపి ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటాయి.



నాగార్జున సాగర్ ఎడమ కాల్వ

మధ్యతరహా ప్రాజెక్టు

జగ్గయ్యపేట కేంద్రంగా మున్నేరు నది ప్రాజెక్టు ఉంది. దీని పరిధిలో ఒక ప్రాజెక్టు కమిటీ, 9 నీటి వినియోగదారు సంఘాలుంటాయి. దీని కింద ఎలాంటి డిస్ట్రిబ్యూటరీ కమిటీలుండవు. ఈ ప్రాజెక్టు పరిధిలో 2,131 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది.

సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ

ఇది 3 జిల్లాల పరిధిలో ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు ఈ కేటగిరిలోకి వస్తాయి. ఒక్కో చెరువు కింద వందెకరాల భూమి సాగులో ఉంటే దాన్ని సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థలో చేర్చుతారు. ఎన్టీఆర్ జిల్లాలో 151 చెరువులుండగా, కృష్ణా జిల్లాలో 28, ఏలూరు జిల్లాలో 91 చెరువులున్నాయి. వాటి పరిధిలో మొత్తం 30వేల ఎకరాల భూమి సాగులో ఉంది. ఈ చెరువుల పరిధిలో 270 నీటి వినియోగదారుల సంఘాలున్నాయి.



మాట్లాడుతున్న యూబీఐ చీఫ్ జీఎం చందర్ మోహన్ మినోచా

ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు

- ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వాల చేయూత
- యూబీఐ చీఫ్ జీఎం చందర్ మోహన్ మినోచా

కృష్ణలంక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు (ఎంఎస్ఎంఈ) దేశ ఆర్థికవృద్ధి చోదకశక్తులని, వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా అన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కింద ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ భాస్కరరావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం శనివారం నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్‌లో బంగారు ఆభరణాల వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) కీలకోపన్యాసం చేస్తూ వివిధ బ్యాంకు పథకాలతో పాటు ఎంఎస్ఎంఈ యూనిట్ల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.సుధాకర్, బంగారు ఆభరణాల వర్తక సంఘం ప్రతినిధిగా విశ్వకర్మ గోల్డ్‌స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డి.శ్రీనివాసరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా, ఎన్టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని దాదాపు 195 కేంద్రాలకు చెందిన ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులతో వర్చువల్‌గా సంభాషించగా పాల్గొన్న అతిథులు వీక్షించారు.

తప్పుడు పోస్టింగులపై చర్యలు తీసుకోండి

- సీపీని కలిసిన వైసీపీ నేతలు

విజయవాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్, ఆయన కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టింగ్‌లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు పోలీసు కమిషనర్ రాజశేఖరబాబును కోరారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, డిప్యూటీ మేయర్లు అవుతు శైలజ, బెల్లం దుర్గ తదితరులు పోలీసు కమిషనర్‌ను శనివారం సాయంత్రం కలిసి వినతిపత్రం ఇచ్చారు. తప్పుడు విషయాలతో జగన్ కుటుంబంపై పోస్టింగ్‌లు పెడుతున్నారన్నారు.

ప్రజారోగ్య పనులు అభినందనీయం

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ప్రభుత్వాసుపత్రి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆయుష్ ఆసుపత్రిలో వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా శనివారం ఆయన వాక్సినేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని వయస్సును బట్టి వ్యాధులు రాకుండా ఉండడానికి ముఖ్యంగా పుట్టబోయే శిశువుల భద్రతను దృష్టిలో ఉంచుకొని గర్భిణులకు టీకాలు అవసరమని ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండీ డాక్టర్ కె.గోపాలకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాస్, మేనేజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.



గ్రహణం మొర్రి అంగిలి చీలిక బాలలు, తల్లిదండ్రులతో రామోజీరావు

చిన్నారుల అందమైన చిరునవ్వే మా లక్ష్యం

- దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామోజీరావు

గన్నవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల పెదవులను అందంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఉచిత వైద్య సేవలందిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ రామోజీరావు అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో స్మైల్ ట్రైన్ ఇండియా, ఏపీ ప్రభుత్వ సంయుక్త సహకారంతో 300 మంది గ్రహణం మొర్రి, అంగిలి చీలిక పెదవులపై ఆపరేషన్‌లు చేసిన సందర్భంగా ఆ వివరాలను శనివారం విలేఖరులకు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ రామోజీరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి అంగిలి చీలిక, గ్రహణం మొర్రితో ఇబ్బందులు పడుతున్న చిన్నారులను వారి తల్లిదండ్రులను తీసుకురావటంతో ఆపరేషన్‌లు ఉచితంగా చేశామన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ఏ వయస్సు వారికైనా ఈ ఆపరేషన్‌ను ఉచితంగా చేస్తామన్నారు. సిద్ధార్థ అకాడమీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. తమ కళాశాలలో పూర్తి వసతులున్నాయని, రూ.లక్షల ఖర్చయ్యే ఈ ఆపరేషన్ పూర్తి ఉచితంగా చేస్తున్నామన్నారు. ఆర్థోడాంటిక్స్ సహకారంతో క్లిప్‌లను సైతం తామే అందజేస్తున్నామని, చిన్నారుల్లో సర్జరీకి ముందు పోషకాహారం అందించేందుకు న్యూట్రిషనల్ సపోర్టు కూడా ప్రభుత్వం, స్మైల్ ట్రైన్ ఇండియా అందజేస్తున్నాయన్నారు. ఏవో వై.మధుసూదనరావు, హెచ్‌వోడీ డాక్టర్ కోటేశ్వరరావు, సర్జన్ డాక్టర్ జి.శ్రీకాంత్, ఆర్థోడాంటిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ డి.కిరణ్, వైద్యులు రవిచంద్రశేఖర్, మృదుల పాల్గొన్నారు.

చరిత్ర పుటల్లోకి స్వచ్ఛోద్యమం

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



చల్లపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): భారతదేశ సాంఘిక ఉద్యమాల చరిత్రలో స్వచ్ఛ చల్లపల్లి మకుటాయమానంగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 2014లో స్వచ్ఛభారత్ ప్రారంభమైన తరుణంలో అవనిగడ్డ నియోజకవర్గాన్ని స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో చల్లపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టేందుకు కారణమైందన్నారు. ఏడాదిపాటు చీపుర్లు చేతపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని నాడు హామీ ఇచ్చిన డాక్టర్ డీఆర్కే ప్రసాద్ నేతృత్వంలో స్వచ్ఛోద్యమం పదేళ్లు గా కొనసాగుతూ చల్లపల్లి రూపురేఖలనే మార్చివేసి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. డాక్టర్ పద్మావతి చొరవతో సుందరీకరణ, డాక్టర్ గురవారెడ్డి ప్రోత్సాహంతో సమూలమైన మార్పులు వచ్చాయన్నారు. ఇటీవల మచిలీపట్నం వచ్చిన సీఎం చంద్రబాబు స్వచ్ఛసారథి డాక్టర్ డీఆర్కే ప్రసాద్‌తో స్వచ్ఛ కార్యక్రమాలపై మాట్లాడి అభినందించారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ త్వరలో వచ్చి ప్రోత్సాహం అందిస్తారన్నారు.




స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలతో అతిథులు

గాంధీజీని చూసినట్టే.. డాక్టర్ గురవారెడ్డి



డాక్టర్ డీఆర్కే ప్రసాద్‌ను చూస్తుంటే ఈ రోజుల్లో గాంధీజీని చూసినట్టు ఉంటుందని కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ ఏవీ గురవారెడ్డి అన్నారు. స్వచ్ఛ చల్లపల్లి ద్యమం కొనసాగాలనీ, ప్రధానమంత్రి దృష్టికి చేరాలని ఆకాంక్షించారు. డీఆర్కే, పద్మావతి దంపతులుండటం గ్రామం చేసుకున్న అదృష్టమని, ఇలాంటి కార్యకర్తలు దొరకటం వారి అదృష్టమన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వచ్ఛ ఉద్యమానికి మరో పిల్లర్ అని, వరప్రసాద్ రెడ్డి లాంటి వ్యక్తుల సహకారం ఉద్యమానికి మరింత బలమన్నారు.

స్వచ్ఛ కార్యకర్తలదే ఘనత.. డాక్టర్ డీఆర్కే ప్రసాద్



స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డీఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛ కార్యకర్తల శ్రమదానం, సమయదానం కారణంగానే గ్రామం బావుందనీ, చల్లపల్లిలో ఇలాంటి కార్యకర్తల మధ్య ఉండటం అదృష్టమన్నారు. చల్లపల్లిలో ప్రజల ఐక్యత చూసి ఎందరో ప్రముఖులు ఆశ్చర్యపోయారనీ, శ్మశాన వాటిక శుభ్రం చేసే సమయంలో వారి శ్రమను వర్ణించలేమన్నారు. కార్యకార్తలే స్వచ్ఛ ఉద్యమానికి పునాది అనీ, ఇదంతా సమష్టి కృషి ప్రకటించారు. డీఆర్కే, పద్మావతి దంపతులంటూ ఎవరు మెచ్చుకున్నా స్వచ్ఛ కార్యకర్తలను మెచ్చుకున్నట్టేనన్నారు.

లక్షల అడుగులు వేసిన స్వచ్ఛ కార్యకర్తలు.. డాక్టర్ పద్మావతి

సుందర చల్లపల్లి సారథి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ గాంధీజీ స్వచ్ఛత వైపు ఒక అడుగంటే స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు లక్షల అడుగులు వేశారన్నారు. స్వచ్ఛ కార్యకర్తల ఉత్సాహం రోజురోజుకీ పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ లేకుంటే స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం లేదనీ, స్వచ్ఛ కుటుంబానికి వారే పెద్ద దిక్కు అన్నారు. ఊరి అభివృద్ధి కోసం చేసే నిస్వార్థ సేవకు కలిసివచ్చే అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ ఉద్యమం స్ఫూర్తిదాయకం.. ఎన్నారై నాదెళ్ల సురేష్



ప్రవాస భారతీయులు నాదెళ్ల సురేష్ మాట్లాడుతూ చల్లపల్లిలో స్వచ్ఛ ఉద్యమం స్ఫూర్తివంతమైనదన్నారు. కార్యకర్తలు కష్టపడుతుండబట్టే తాను అమెరికాలో తన వంతుగా ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. స్వచ్ఛ కార్యకర్తలకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియటం లేదన్నారు.

స్వచ్ఛ కార్యకర్తలవే ఈ అవార్డులన్నీ.. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి



చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి మాట్లాడుతూ పదేళ్లుగా ఉద్యమంలో తానూ భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్‌గా గౌరవాన్ని, అవార్డులనూ తీసుకుంటే స్వచ్ఛ కార్యకర్తలందరూ తీసుకున్నట్లేనన్నారు. డీఆర్కే దంపతుల కృషి, కార్యకర్తల శ్రమ చిరస్మరణీయమన్నారు. చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, షేక్ నబీషోరి, వైద్యప్రముఖులు డాక్టర్ భార్గవి, డాక్టర్ డి.శివప్రసాద్, డాక్టర్ ఎం.వరప్రసాద్, పర్యావరణవేత్త ఉదయ్ సింగ్ గౌతమ్, విశ్రాంత అధికారులు కె.హరిరాజేంద్రబాబు, దాసి సీతారామరాజు, డీఆర్వో నీసీ తూము వెంకటేశ్వరరావు, ఈవో పివి.మాధవేంద్రరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ప్రముఖులు అడపా రాంబాబు, యార్లగడ్డ శివప్రసాద్, మండవ బాలవర్ధిరావు, వరదా హరిగోపాల్, చోడగం విమల్‌కృష్ణ, యద్దనపూడి మధు, మోర్ల శివ, జాస్తి ప్రసాద్, బోలెం రామారావు, రాయపాటి రాధాకృష్ణ, ప్రాతూరి శాస్త్రి, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తొలుత జాతీయ రహదారి పక్కనే అతిథులు మొక్కలు నాటారు. నూతనంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛ సుందర చల్లపల్లి సైనేజ్ బోర్డును ప్రారంభించారు. అభివృద్ధి పరిచిన రహదారిని గంగులవారిపాలెం పెద్ద కొండపల్లి బాలకోటయ్య అతిథుల సమక్షంలో ప్రారంభించారు. చల్లపల్లి రాజా కళాశాల వద్ద నుంచీ చల్లపల్లి గ్రామ పంచాయతీ వరకూ భారీ పాదయాత్ర నిర్వహించారు. దారి పొడవునా డప్పువాయిద్యాల నడుమ స్వచ్ఛ కార్యకర్తలు, కళాకారులు ఆటపాటలతో సందడిచేశారు. సమావేశం జరిగిన స్వగృహ బాంకెట్ హాలులో శ్రీమెహర్ నృత్యాలయ విద్యార్థినులు పర్యావరణహితమైన పాటకు అద్భుతంగా నాట్యంచేశారు. యూఎస్‌లో మారథాన్ చేసిన నాదెళ్ల సురేష్, స్థానిక వ్యాపారవేత్త నాదెళ్ల యోగ వెంకటేశ్వరరావులను డాక్టర్ గురవారెడ్డి, డాక్టర్ డీఆర్కే పద్మావతి దంపతుల చేతులమీదుగా రోటరీక్లబ్ అధ్యక్షుడు నూతక్కి శివబాబు సత్కరించి జ్ఞాపికలు అందించారు.

రైస్ పుల్లింగ్ పేరుతో మోసం

- మహిళ నుంచి రూ. 15 లక్షల నగదు, 94 గ్రాముల బంగారం వసూలు
- నలుగురిపై కేసు నమోదు

అజిత్‌సింగ్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రైస్ పుల్లింగ్ పేరుతో ఓ మహిళను మోసగించిన నలుగురు వ్యక్తులపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. గొల్లపూడి ప్రాంతానికి చెందిన సూరిశెట్టి సౌజన్య ఐదేళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న సౌజన్య వద్ద నగరానికి చెందిన షేక్ ఆసీఫ్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కొంతకాలం క్రితం పురాతన విగ్రహాలు వస్తువులు తనకు తెలిసిన వారి వద్ద ఉన్నాయని వాటిని రైస్‌పుల్లింగ్ పరీక్షలు చేసి ఇతర దేశాలకు అమ్మితే రూ.కోట్ల ఆదాయం వస్తుందని ఆసీఫ్ నమ్మబలికాడు. అతడి మాయ మాటలకు సౌజన్య రైస్‌పుల్లింగ్‌పై ఆసక్తి చూపించింది. ఇదే అదునుగా భావించిన ఆసీఫ్ అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన కె.రమేష్‌కుమార్, మహంకాళి యశ్వంత్, మహంకాళి భార్గవ్ ముగ్గురు వ్యక్తులను పరిచయం చేశాడు. పురాతన వస్తువులకు రైస్‌పుల్లింగ్ పరీక్షలు చేశామని అనుకూల ఫలితాలు వచ్చాయని అందుకు డబ్బులు ఖర్చవుతాయని సౌజన్యను నమ్మబలికి ఆమె నుంచి దఫదఫాలుగా రూ.15 లక్షలు నగదు, 93 గ్రాముల బంగారపు ఆభరణాలు వసూలు చేశారు. ఎంతకూ ఆదాయాన్ని చూపించకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు


అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	122,131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.565


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న తులసీబాబు

ఉచిత మెగా వైద్యశిబిరం

గుడివాడ రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మోటూరులో పెలికాం హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. గన్నవరం ఎయిర్‌పోర్టు అథారిటీ డైరెక్టర్ కామేపల్లి తులసీబాబు, చెరుకూరి జగన్మోహనరావు శిబిరాన్ని ప్రారంభించారు. గైనకాలజిస్ట్ యలమంచిలి రోజా ఆధ్వర్యంలో స్త్రీల గర్భకోశ వ్యాధుల పరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


రహదారిని బాగు చేయాలని ఆందోళన చేస్తున్న వెంట్రప్రగడ గ్రామస్థులు

గుడివాడ-విజయవాడ రహదారిని బాగు చేయాలి

• వెంట్రప్రగడ గ్రామస్థుల ఆందోళన

పెదపారుపూడి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గుడివాడ నుంచి విజయవాడ వెళ్లే రహదారిని బాగు చేయాలంటూ వెంట్రప్రగడ గ్రామస్థులు శనివారం ఆందోళన చేశారు. గత ప్రభుత్వంలో రోడ్డు వేయకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ-కంకిపాడు రోడ్డు కీలక రహదారి అని, దీని విస్తరణ కోసం ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామని గ్రామస్థులు పేర్కొన్నారు. గోతులమయమై ప్రయాణానికి నరకంగా రహదారి మారిందని తెలిపారు. ఈ రోడ్డుపై జమిదింటకుర్రు గ్రామానికి చెందిన మహిళ పని ముగించుకుని నడుచుకుంటూ గ్రామానికి వెళ్తుంటే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మరణించిందని, శుక్రవారం ఆర్టీసీ బస్సు వానపాముల గ్రామం దగ్గర అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిందని వెంట్రప్రగడ గ్రామస్థులు తెలిపారు. కూటమి ప్రభుత్వమైనా రహదారికి మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

నందివాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కుదరవల్లి గ్రామంలో గ్రామస్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, 100/112 సేవలపై అవగాహన కల్పించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు. హెల్మెట్ వాడకం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు.

పాడి రైతులకు బోనస్

పామర్రు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎలకుర్రు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం పాడి రైతులకు 2023-24 ఏడాదికి బోనస్ పంపిణీ చేశారు. గ్రామంలోని కృష్ణామిల్క్ సమితికి పాలు పోసే రైతులు 111 మందికి రూ.70వేల నగదు, మరికొందరికి రూ.50 వేల ప్రోత్సాహక బహుమతులను పాల సొసైటీ అధ్యక్షుడు కోడే ఉమామహేశ్వరరావు, పామర్రు పాల శీతల కేంద్రం మేనేజర్ గోపీనాథ్ అందజేశారు.

గుడివాడ వాసులకు ట్రాఫిక్ తిప్పలు

• ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో వన్‌వేలు • నిబంధనలు పాటించని వాహనదారులు • గేటు పడితే గంటల తరబడి నిలవాల్సిందే


కేటీఆర్ కళాశాల సమీపంలోని గేటు వద్ద వాహనదారుల ఇబ్బందులు

(ఆంధ్రజ్యోతి-గుడివాడ): పట్టణంలో భారీ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతోంది. దీంతో రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ట్రాఫిక్ పోలీసులు కొన్ని సూచనలు చేశారు. బందరు, పామర్రు రోడ్డు వైపు నుంచి వచ్చే వాహనాలు కేటీఆర్ కళాశాల రోడ్డు మీదుగా పట్టణంలోకి ప్రవేశించాలి. పట్టణం నుంచి బయటకు వెళ్లే వాహనాలు భీమవరం రైల్వేగేటు మీదుగా వెళ్లాలని ప్రతిపాదించి రెండు మార్గాలను వన్‌వేలుగా మార్చారు. ఆ నిబంధనలు ఎక్కడా అమలవడం లేదు. ద్విచక్రవాహనాలతో పాటు కార్లు, ఆటోలు వన్‌వేలోకి చొరబడుతున్నాయి. వీరి నియంత్రణకు పోలీసులు ఏ చర్యలూ తీసుకోలేదు. రైల్వేగేటు పడితే గంటల తరబడి వాహనాలు నిలి చిపోతున్నాయి. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వన్‌వేగా ప్రకటించినా కార్లు, ఆటోలు నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా వచ్చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రైల్వేగేటు పడితే ఒకేసారి రెండు రైళ్లు వెళుతుండటంతో అవి వెళ్లేవరకు గేటు వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో గేటు తీసే సమయంలో వాహనాలు ఎదురెదురుగా వచ్చేస్తున్నాయి. ట్రాఫిక్ భారీగా నిలిచిపోతోంది. వన్‌వేలలోనే వాహనాలు వెళ్లేలా ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించి, ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని పట్టణవాసులు కోరుతున్నారు.


రైల్వే గేటు వద్ద నిలిచిపోయిన వాహనాలు

రాజీ మార్గమే రాజ మార్గం

• ఉయ్యూరు సివిల్ కోర్టు న్యాయాధికారి శ్రీహరి


చాగంటిపాడు న్యాయ సేవా దినోత్సవ సభలో మాట్లాడుతున్న న్యాయాధికారి శ్రీహరి

తోట్లవల్లూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను రాజీ చేసుకోవటమే ఉత్తమ మార్గమని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కె.శ్రీహరి పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండల చాగంటిపాడులో శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. మర్రెడ్డి సుబ్బారెడ్డి, మర్రెడ్డి అనసూయ కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లి మరణించారని, వారికి సంతానం లేకపోవటంతో ఆస్తులకు సంబంధించి వారసులకు, కౌలుదారుని మధ్య వివాదం ఏర్పడి కోర్టుకు వచ్చారని న్యాయాధికారి శ్రీహరి పేర్కొన్నారు. 2015 నుంచి నడుస్తున్న ఈ కేసును ఇటీవల ఇరువర్గాలు లోక్ అదాలత్‌లో రాజీపడి భూమిని కౌలుదారునికి విక్రయించగా వచ్చిన సొమ్ముతో గ్రామంలోని శ్మశాన వాటిక అభివృద్ధికి వారసులు అంగీకరించారని ఆయన వివరించారు. కోర్టుల్లో కేసులు పేరుకుపోకుండా సమస్యను త్వరగా పరిష్కరించుకునేందుకు ఇలాంటి రాజీలు రాజమార్గంగా ఉపయోగపడతాయని తెలిపారు. హిందూ శ్మశానవాటికలో బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి న్యాయాధికారి మొక్కలు నాటారు. ఉప సర్పంచ్ మర్రెడ్డి శేషిరెడ్డి, న్యాయవాదులు మోర్ల అంకా శ్రీనివాసరావు, కాగిత గోపిచంద్, పులి శ్రీకృష్ణకుమార్, రాంబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.




పెదమద్దాలి శివారు కొండాయపాలెంలో వరి కోతలు కోస్తున్న కూలీలు

పామర్రులో వరికోతలు ప్రారంభం

పామర్రు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. దీపావళి తరువాత రోజు నుంచే పెదమద్దాలి, కొండాయపాలెం, ఐనంపూడి గ్రామాల్లో పాయలుతీసి పొలాల్లో నీటిని బయటకు మళ్లించారు. కూలీలు, యంత్రాల సాయంతో వరి కోతలకు సిద్ధమయ్యారు. మండలంలో 8వేల 936 హెక్టార్లలో వరి సాగైందని మండల వ్యవసాయాధికారిణి గూడపాటి శ్రీదేవి శుక్రవారం తెలిపారు. 1061, 1262, 1318 (ఎంటీయూ), 5204(బీపీటీ), 1077(ఎంటీయూ) వరి వంగడాలను రైతులు సాగుచేశారన్నారు.

ఇప్పటికీ అందని రాయితీ మినుము విత్తనాలు

వరికోతలు ప్రారంభమయ్యాయి. మరో వారంలో కోతలు ముమ్మరం అవుతాయి. రెండోపంటకు ప్రభుత్వం రాయితీపై మినుము విత్తనాలను ఇంకా అందించలేదు. అధిక ధరలు పెట్టి బయట మార్కెట్‌లో విత్తనాలను రైతులు కొనుగోలు చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం రాయితీపై అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి మినుమ విత్తనాలకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఏవో శ్రీదేవి తెలిపారు. అవి రాగానే రైతులకు సరఫరా చేస్తామని ఆమె పేర్కొన్నారు.

సోషల్ మీడియాను కట్టడి చేయాలి

• విలేకరుల డిమాండ్

గుడివాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా కొందరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పోస్టులను పెడుతున్నారని, పత్రికల్లో వచ్చిన వార్తలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న సోషల్ మీడియాను కట్టడి చేయాలని విలేకరులు డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీనియర్ పాత్రికేయుడు గూడపాటి రాజు, మత్తి శ్రీకాంత్, వల్లభాపురం బుజ్జిబాబు, చాట్రగడ్డ విజయప్రసాద్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాధికారులు, ప్రైవేట్, స్వచ్ఛంద సంసలు పత్రికా సమావేశాలు నిర్వహించాలంటే 2గంటల ముందు విలేకరులకు సమాచారం అందించాలని, సోషల్ మీడియా వేదిక, వాట్సాప్ గ్రూపుల్లో పెట్టే వార్తలను పరిగణనలోకి తీసుకోబోమని వారు స్పష్టం చేశారు. పత్రికల్లో ప్రచురితమైన కథనాలపైన, పాత్రికేయులపైన వ్యక్తిగతంగా కొందరు కావాలనే కామెంట్లు చేస్తూ ట్రోల్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారు తమ ధోరణిని మార్చుకోవాలని, లేనిపక్షంలో చట్టపరంగా కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులపై బెదిరింపులకు పాల్పడితే, అన్ని విధాలుగా ఎదుర్కొనేందుకు, ప్రతికా స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఇందుకోసం ఐదుగురు పాత్రికేయులు రాజు, ఉపేంద్ర, శ్యామ్, విజయ్, శేఖర్‌లతో కూడిన నియోజకవర్గస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

గర్భిణులకు ఐరన్ టానిక్‌ల పంపిణీ

గుడ్లవల్లేరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో 80 మంది గర్భిణులకు పీహెచ్‌సీలో శనివారం ఐరన్ టానిక్‌లు పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి మాతృ సంరక్షణా కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పరీక్షలు చేశారు. లయన్స్ సభ్యుడు చాపరాల రాజేశ్వరరావు టానిక్‌లు వితరణగా ఇచ్చారు.

హనుమాన్ చాలీసా పారాయణం

నందివాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కార్తీక శనివారం, గోకుల అష్టమి సందర్భంగా పోలుకొండ గంగా పార్వతీ సమేత సోమేశ్వరస్వామి దేవాలయం (శివాలయం) అంజనేయస్వామి గుడి వద్ద మహిళలు అంజనేయస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి, హనుమాన్ చాలీసా పఠించారు. పొన్నూరు బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఈవో కె.సురేష్‌బాబు పర్యవేక్షించారు.

విధేయతకు తగిన గుర్తింపు

• గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్‌గా రావి
• పలువురి అభినందన

గుడివాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబుకు వీరవిధేయుడు, ఆయన మాట జవదాటని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుకు గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ పదవి దక్కింది. మూడు పర్యాయాలు ఎమ్మెల్యే టికెట్‌ను వేరే వాళ్లకు త్యజించిన రావికి శనివారం విడుదల చేసిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఈ పదవి ఇచ్చి చంద్రబాబు సముచిత స్థానం కల్పించారు. రావి వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

రావి వెంకటేశ్వరరావు ప్రస్థానం ఇదీ

1999 ఎన్నికల్లో టీడీపీ గుడివాడ ఎమ్మెల్యేగా మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రిచౌదరి పెద్ద కుమారుడు రావి హరిగోపాల్ గెలుపొంది, ప్రమాణస్వీకారం చేయకుండా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 2000లో వచ్చిన ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా రావి వెంకటేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. 2004లో చంద్రబాబు ఆదేశాలతో గుడివాడ ఎమ్మెల్యే టికెట్‌ను కొడాలి నానికి వదిలేశారు. 2014లో కొడాలి నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. దీంతో చంద్రబాబు తిరిగి గుడివాడ ఇన్‌చార్జ్‌గా రావిని నియమించారు. ఆ ఎన్నికల్లో పోటీ చేసిన రావి ఓటమి చెందారు. 2019లో విజయవాడ నుండి వచ్చిన దేవినేని అవినాశ్‌కు అధిష్ఠానం టికెట్ కేటాయించడంతో ఆయన కోసం అహర్నిశలు పనిచేశారు. ఓటమితో అవినాశ్ టీడీపీని వీడి వైసీపీలో చేరారు. దీంతో అధిష్ఠానం మరోమారు రావికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది. 2019 నుంచి 2023 వరకు వైసీపీ ఆగడాలకు, అరాచకానికి మాజీ ఎమ్మెల్యే రావి ఎదురొడ్డి పోరాడి కార్యకర్తలకు అండగా నిలిచారు. రావిపై వైసీపీ ప్రభుత్వ హయాంలో 18కేసులు నమోదు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో 18చోట్ల టీడీపీ సానుభూతిపరులను సర్పంచ్‌లుగా గెలిపించుకుని రావి సత్తా చాటి, అప్పట్లో మంత్రిగా ఉన్న కొడాలి నానికి షాక్ ఇచ్చారు. 2024 ఎన్నికలో టీడీపీ అధిష్ఠానం రావికి మొండి చెయ్యిచూపింది. భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తానని, ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐ వెనిగండ్ల రాముకు వెన్నంటి ఉండి పార్టీ గెలుపునకు రావి కృషి చేశారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 53వేల మెజార్టీతో వెనిగండ్ల ఘనవిజయం సాధించారు.

పామర్రు నియోజకవర్గానికి రెండు నామినేటెడ్ పదవులు

• గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా గురుమూర్తి • నాటక మండలి రాష్ట్ర చైర్మన్‌గా గుమ్మడి

పామర్రు, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): పామర్రు నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నేతలు ఇద్దరికి నామినేటెడ్ పదవులు దక్కాయి. తోట్లవల్లూరుకు చెందిన వీరంకి వెంకటగురుమూర్తికి రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి, పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన నాట్యకళాకారుడు గుమ్మడి గోపాలకృష్ణకు నాటక అకాడమీ రాష్ట్ర చైర్మన్ పదవి దక్కాయి. పార్టీకి అంకితభావంతో పనిచేసే వారికి టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన గుర్తింపు ఇదని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు.

అంచెలంచెలుగా ఎదిగిన గురుమూర్తి

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు గ్రామానికి చెందిన రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా శనివారం నియమితులయ్యారు. విద్యార్థిగా ఉన్నప్పుడు చైతన్య యువజన సంఘాన్ని స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించారు. 1985లో టీడీపీలో రాజకీయ ప్రవేశం చేసిన గురుమూర్తి అంచెలంచెలుగా ఎదిగారు. తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శిగా, 1995లో నార్తువల్లూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా, 1999లో టీడీపీ మండల అధ్యక్షుడిగా, 2007లో టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా, 2016లో రాష్ట్ర ఉపాధిహామి మండలి సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా ఉన్నారు. గురుమూర్తి నియామకం పట్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాటక రంగ పూర్వ వైభవానికి కృషి

పమిడిముక్కల : శ్రమను గుర్తించి ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గుమ్మడి గోపాలకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో కళ నిస్తేజమైందని, కళారంగాన్ని ఆదరించే ముఖ్యమంత్రి చంద్రబాబు కళలకు పూర్వవైభవం తెచ్చేందుకు తన పదవి ఈ ఇచ్చారని, తనపై నిలిపిన గురుతర బాధ్యత, నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు.

మేడూరులో ఆనందోత్సాహాలు

ఆంధ్రపదేశ్ నాటక అకాడమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ నియమితులవడంపై ఆయన స్వగ్రామం మేడూరులో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మేడూరులో పేద రైతుకుటుంబంలో జన్మించిన ఆయనకు చిన్ననాటి నుంచి నాటక రంగంపై మక్కువ ఉండేదని గ్రామస్థులు తెలిపారు. రెండోసారి నాటక అకాడమీ చైర్మన్ పదవి రావడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్థులు చెబుతున్నారు.



FLAT FOR SALE

» గృహ ప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ యనమలకుదురు శివాలయం దగ్గరలో గ్రూప్ హౌస్ నందు సింగల్ రూమ్ పోర్షన్ 12 లక్షలు, 2 BHK 33L, పెంట్ హౌస్ 2 BHK 30L మరియు 22L కలవు. ✆ 92909 85522, 99630 72609.
AJB -194287

» 3 BHK FLAT EAST FACING SRINIVAS NAGAR BANK Colony For SALE READY To Occupy ✆ 88850 07677, 88855 05566.
AJB -921

» పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, 2 BHK, 3 BHK ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం, గృహ ప్రవేశానికి సిద్ధం. సంప్ర. 76740 82458
AJB - 279

» తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3 BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. USD : 135 చ.గ ✆ 92464 95388
AJB - 298

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీష్డ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకు. సెల్: 98492 42413
AJB-194086

PLOT FOR SALE

» AP, రాజధాని అమరావతిలో నేషనల్ హైవే & న్యూ సచివాలయానికి దగ్గర అమరావతి రోడ్ ప్రక్కన, కంతేరులో CRDA గేటెడ్ కమ్యూనిటీలో చ.గ రూ. 25000/- కే. లోన్ సౌకర్యం. ✆ 99859 40379
AJB -194274

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న మాజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.73372 42575
AJB -90

HOUSE FOR SALE

» పెనమలూరు బస్టాప్‌కి దగ్గర, ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. బందరురోడ్డుకి వాకబుల్‌లో ఈడుపుగల్లు నందు 200 గ.ప్లాటు అమ్మబడును ✆ 93933 39929, 90324 01872
AJB -299

FOR SALE

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గలలో న్యూ 3 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.2లో అమ్మకు ✆ 80746 23884, 83176 37676
AJB -194364

TO-LET COMMERCIAL

» సూరంపల్లి - నూజివీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 8,400 S.Ft. 3 స్టేర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు అద్దెకు సంప్ర. 94401 74206, 98854 61108
AJB - 194317

REAL ESTATE

» మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో పొలములు, ఇండ్లు, స్థలములు అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి Ph: 94403 47806
AJB -194368

» రిషి కన్సల్టెన్సీ : విజయవాడలో అపార్ట్‌మెంట్స్, ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్, అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించగలరు. సెల్ : 73969 11007
AJB - 194284

LAND FOR SALE

» ఆగిరిపల్లి దగ్గర శోభనాపురం ఊరి మధ్యలో 57 1/2 సెంట్లు మామిడి తోట, టేకు మొక్కల పొలం అమ్మబడును. వివరములకు ✆ 94401 85256
AJB -834

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

BUILDING & CONSTRUCTION

» కమర్షియల్ బిల్డింగ్ & అపార్టుమెంట్స్ డెవలప్‌మెంట్/ వర్క్ కాంట్రాక్టులు, అనుభవం కలిగిన ఇంజనీర్ల పర్యవేక్షణలో చేయబడును. ✆ 88850 07677, 88855 05566.
AJB -922

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ బలాపురం స్వార్ట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 194092

CHANGE OF NAME

» I Called ABDUL SAKINA BEE (old Name) to SAKINA BEE (New Name) W/o Abdul Shukoor, Resident of D.No. 13-15/1, GF/1, Sri Lakshmi Narasimha Residency, Tadigadapa Donka Road, Yanamalakuduru, Vijayawada Rural NTR District. A.P., I have Changed my name SAKINA BEE W/o Abdul Shukoor, Here after my name as known as SAKINA BEE
AJB - 225652

OLD AGE HOME

» శబరి ఓల్డ్ ఏజ్ హోమ్ : వృద్ధులను, బెడ్ పేషంట్లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణముతో కూడిన వృద్ధాశ్రమం. సంప్ర. 99669 38969, 90304 76868
AJB-194303

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818
AJB - 194367

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

TO - LET

» విజయవాడ, ఆటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : 96181 26161
AJB - 194278

WATERPROOFING

» శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ : L & T టెక్నీషియన్స్‌చే శ్లాబ్స్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూమ్ లీక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. సెల్ : 9000 100 578
AJB-194289

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి





బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.565



విరాళం చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న కైతేపల్లి దాస్

అన్నక్యాంటీన్‌లకు ఉత్తమ ఉపాధ్యాయుల విరాళం

చల్లపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అన్నక్యాంటీన్ల నిర్వహణకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాస్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేశామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు కె.గురుమూర్తి, ఎం.నారాయణమూర్తి, కె.వెంకటరత్నం, పి.మదన్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మోటమర్రి శ్రీదేవి అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి రవీంద్ర

మోటమర్రి శ్రీదేవి మరణం బాధాకరం : రవీంద్ర

మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సతీమణి శ్రీదేవి అకాల మరణం ఎంతో బాధాకరమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మోటమర్రి శ్రీదేవి అంతిమయాత్ర శనివారం జరిగింది. మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మాజీ ఎంపీ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, టీడీపీ మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు, కార్పొరేటర్లు చిత్తజల్లు నాగరాము, అన్నం ఆనంద్, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రె పాటి గోపీచంద్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు మామిడి మురళీకృష్ణ, టీడీపీ నాయకుడు ఎండి ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు. మోటమర్రి శ్రీదేవి భౌతిక కాయానికి పలువురు ప్రముఖులు పూలదండలు వేసి నివాళులర్పించారు. బాబాప్రసాద్‌ను పరామర్శించారు.



బంటుమిల్లిలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేతలు

దాళ్వా ఇవ్వాలంటూ రైతుల రిలే నిరాహార దీక్ష

బంటుమిల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి ప్రధాన కాల్వకు దాళ్వా పంటకు అనుమతివ్వాలంటూ అఖిల పక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నాలుగు సంవత్సరాలుగా దాళ్వా లేక భూములు చౌడుగా మారి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాళ్వాకు అనుమతులు వచ్చే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. దీక్షలో సుజ్ఞానం మహేష్, వీరంకి కుమారస్వామి పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరామ ప్రసాద్, అజయ్ ఘోష్, సీఐటీయూ నాయకులు మాజేటి శివశ్రీనివాసరావు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు పాల్గొన్నారు.



చిత్రలేఖనం విజేతలకు బహుమతులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు చదువుతోపాటు కళా నైపుణ్యాలు పెంపొందించాలని డీవైఈవో శేఖర్ సింగ్ అన్నారు. మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ, సన్‌స్టార్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. డీవైఈవో శేఖర్‌సింగ్, అకడమిక్ మెంటార్ శ్రీరామ్, మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ రమేష్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, ప్రిన్సిపాల్ ఎం.ఎల్.ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయాలు, జీవన శైలి తదితర అంశాలపై విద్యార్థులు గీసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



కాశీవిశ్వేశ్వరస్వామి ఉపాలయానికి శంకుస్థాపన

బంటుమిల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అర్తమూరులోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో శనివారం ఉపాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు 250 సంవత్సరాల క్రితం నిర్మించిన అతిపురాతన దేవాలయం కావడంతో శిథిలావస్థకు చేరింది. ఆలయ ట్రస్టీలు కె.సరోజ, పూట్ల సుధాకర్ ఆధ్వర్యంలో వేద పండితులు ఐలూరి విశ్వనాథం, గూడూరు సుబ్రమణ్యం, గూడూరు శరత్, గూడూరు సత్యనారాయణ, గూడూరు సురేష్ పూజలు జరిపారు. వెంకటరత్నం దంపతులు శంకుస్థాపన చేశారు. గ్రామ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ఘంటసాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాలలోని యూవీఆర్ గొర్రెపాటి స్కూల్‌లో మచిలీపట్నం ఆంధ్రా ఆసుపత్రి శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ బోలెం తేజా నవీన్, డాక్టర్ బి.పద్మ, డాక్టర్ బాణావత్ భాను ప్రకాష్ 250 మంది రోగులను పరీక్షించి తగు సూచనలు అందజేశారు. వైద్యశిబిరాన్ని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ప్రారంభించారు. డాక్టర్ బోలెం తేజా నవీన్, బి.పద్మ, బాణావత్ భాను ప్రకాష్‌లను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లోయ నాగేశ్వరరావు, గొర్రెపాటి ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి వెంకట రామకృష్ణ, ఆంధ్రా ఆసుపత్రి నిర్వాహకులు ఎం.శివరామకృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థి దశ నుంచే భగవద్గీత నేర్పాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే పిల్లలకు భగవద్గీత నేర్పాలని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ శ్రీవారి సేవకులు తురగా ప్రసాద్ తెలిపారు. బచ్చుపేట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ, మహతి కళావేదిక వద్ద డిసెంబరులో భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబరు 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు 18 ఏళ్లు పైబడిన వారికి సంపూర్ణ భగవద్గీత శ్లోకాల పోటీలు, డిసెంబరు 6వ తేదీ ఉదయం 9గంటకు భగవద్గీత ఆరో అధ్యాయం ఆత్మసంయమన యోగంపై పోటీలు నిర్వహిస్తామన్నారు.వివరాలకు 9849068424 నెంబరులో సంప్రదించాలన్నారు. దేవాలయ ఆస్థాన విద్వాంసుడు ముత్తేవి శ్రీనివాస శశికాంత్ మారుతీ దివాకర్, ఇస్కాన్ ప్రతినిధి బృందావనదాసు, ధర్మాచారిణి జొన్నలగడ్డ మాధవి, శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు.



స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల పండుగకు విచ్చేసిన ప్రముఖులతో స్వచ్ఛ కార్యకర్తల గ్రూప్ ఫొటో



పర్యావరణ హితంపై మెహర్ నృత్యాలయ విద్యార్థినుల నృత్య గీతం

మార్మోగిన స్వచ్ఛ చల్లపల్లి

● అంబరాన్నంటిన పదేళ్ల సంబరం ● అతిథుల ఆనంద హేల

చల్లపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల సంబరం శనివారం అంబరాన్నంటింది. దశాబ్దం పూర్తి చేసుకున్న స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం ఎందరిలోనే స్ఫూర్తిని నింపింది. జై స్వచ్ఛ చల్లపల్లి నినాదాలతో చల్లపల్లి మార్మోగింది. స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్ - డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకు స్వచ్ఛ కార్యకర్తలు స్వచ్ఛ చల్లపల్లికి వెన్నుద న్నుగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి, పద్మభూషణ్ కె.వరప్రసాద్‌రెడ్డిలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుకలో అతిథులుగా పాల్గొన్న పద్మభూషణ్ కె.వరప్రసాద్‌రెడ్డి, సన్‌షైన్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి కార్యకర్తలను అభిమానంగా పలుకరిస్తూ ఆత్మీయతను పంచా రు. స్వచ్ఛ కార్యకర్తలూ, గ్రామస్థులూ, పద్మావతి ఆసుపత్రి సిబ్బంది గ్రూపు ఫొటో దిగారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుక సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చల్లపల్లి రాజా కళాశాల నుంచి సభావేదిక వరకూ కళాకారులు డప్పువాయిద్యాలతో అనుసరించగా, ప్రధాన సెంటర్లో డప్పు కళా విన్యాసాలు ప్రదర్శించారు. ప్రముఖ డప్పు కళాకారుడు చాట్రగడ్డ శ్రీనివాసుడు ఆ చల్లని సముద్ర గర్భం అంటూ పాడిన పాట ఆహూతుల కరతాళ ధ్వనులను అందుకుంది. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్త నందేటి శ్రీనివాస్ స్వచ్ఛోద్యమంపై పలు గీతాలు ఆలపించి అభినందనలు అందుకున్నారు. శ్రీమెహర్ నృత్యాలయ విద్యార్థినిలు పర్యావరణ హిత పాటకు అత్యద్భుతంగా నాట్యం చేశారు. కళాకారులను అతిథులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, పద్మభూషణ్ కె.వరప్రసాద్‌రెడ్డి, డాక్టర్ గురవారెడ్డి, స్వచ్ఛసారథులు డాక్టర్ డీఆర్‌కె ప్రసాద్, పద్మావతి దంపతులు అభినందించారు.



డప్పు కళాకారులను అభినందిస్తున్న అతిథులు

ఎన్ఆర్ఐ నాదెళ్ల స్వచ్ఛతా పరుగు నేడు

స్వచ్ఛ చల్లపల్లి ఖ్యాతిని అమెరికాలోనూ ప్రచారం చేస్తున్న ప్రవాస భారతీయులు నాదెళ్ల సురేష్ ఆదివారం చల్లపల్లి నుంచి మచిలీపట్నం వరకు స్వచ్ఛతా పరుగు నిర్వహించనున్నారు. స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి లతోపాటు స్వచ్ఛ కార్యకర్తలు, ప్రముఖులు పరుగులో పాల్గొంటారు.



డీఆర్కేకు విరాళం చెక్కు అందిస్తున్న డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య

దాతల విరాళాలు

స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు పలువురు దాతలు విరాళాలు ఇచ్చారు. స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుక సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ పద్మావతిలకు చెక్కులు అందించారు. డాక్టర్ దుగ్గిరాల శివప్రసాద్ రూ.రెండు లక్షలు, ఘంటా హేమలత రూ.25 వేలు, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య కుమార్తె అనూరాధ రూ.25 వేలు, ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి రూ.10 వేలు, తుళ్లూరి లక్ష్మీనరసింహారావు రూ.10 వేలు, ఉడత్తు వెంకటేశ్వరరావు రూ.10 వేలు, వడ్డి బ్రహ్మేశ్వరరావు రూ.ఐదు వేలు విరాళంగా అందజేశారు. స్వచ్ఛ కార్యకర్తల తరపున వారికి డీఆర్కే దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ చల్లపల్లిపై విజయేంద్రప్రసాద్ వరాల జల్లు

రూ.50 లక్షల నిధుల మంజూరుకు హామీ

చల్లపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి గ్రామంపై రాజ్యసభ సభ్యులు, ప్రముఖ కథా రచయిత (దర్శకుడు రాజమౌళి తండ్రి) విజయేంద్రప్రసాద్ వరాల జల్లు కురిపించారు. రాజ్యసభ సభ్యుని నిధుల నుంచి రూ.50 లక్షలు చల్లపల్లికి కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుక సందర్భంగా గురవారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. స్వచ్ఛ ఉద్యమం గురించి గతంలోనే తెలుసుకున్న విజయేంద్రప్రసాద్, పదేళ్ల వేడుకలకు రావాల్సి ఉందని, అనివార్య కారణాల వలన రాలేకపోయారన్నారు. అయినప్పటికీ స్వచ్ఛ చల్లపల్లికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారన్నారు.



శక్తి టీమ్‌లను ప్రారంభిస్తున్న ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మ, న్యాయాధికారి అరుణసారిక

శక్తి టీమ్‌లతో మహిళలకు మరింత రక్షణ

మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శక్తి టీమ్‌ల ఏర్పాటుతో మహిళలకు మరింత రక్షణ లభిస్తుందని ఎస్పీ ఆర్. గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మ, జిల్లా జడ్జి అరుణ సారిక పేర్కొన్నారు. ఎస్పీ కార్యాల యం వద్ద మహిళా పోలీసు సిబ్బందితో శక్తి టీమ్‌లను జేసీ గీతాంజలి శర్మ, జిల్లా జడ్జి అరుణసారిక ప్రారంభించారు. ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ, లైంగిక దాడులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అమానుష చర్యల నుంచి రక్షణ కల్పించేందుకు శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. మచిలీపట్నంలో శక్తి పటాలకు ఎంత ప్రాముఖ్యత ఉందో, శక్తిటీమ్‌కు అంత పవర్ ఉందన్నారు. ఏర్పడుతుందన్నారు. 20 వాహనాలతో 40 మంది మహిళా పోలీసులతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా జడ్జి అరుణసారిక మాట్లాడుతూ, శక్తిటీమ్‌ల ఏర్పాటు వల్ల ఆడపిల్లలకు మరింత రక్షణ చేకూరుతుందన్నారు. జేసీ గీతాంజలి శర్మ మాట్లాడుతూ, మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు శక్తి టీమ్‌లు దోహదపడతాయన్నారు. తాను ఢిల్లీ యూ నివర్శిటీలో చదువుకునే రోజుల్లో మహిళా పోలీసులు యూనివర్శిటీల వద్దకు వచ్చి సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్ నేర్పేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ పి. సత్యనారాయణ, బందరు డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాన్, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు నబి, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు యూనియన్ బ్యాంకు తోడ్పాటు



స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న యూనియన్ బ్యాంకు ఈడీ నితేశ్ రంజన్

మచిలీపట్నం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వ్యాపారుల అభివృద్ధికి యూనియన్ బ్యాంకు సాయం అందిస్తుందని బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితేశ్ రంజన్ అన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ రీచ్ కార్యక్రమం కింద దేశంలో 15 ప్రాంతాల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాపారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఔట్ రీచ్ కార్యక్రమం కింద మచిలీపట్నం జ్యూయలరీ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఈడీ నితేశ్ రంజన్ విచ్చేసి స్టాల్స్‌ను ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ ద్వారా యూనియన్ బ్యాంకు జ్యూయలరీ వ్యాపారులకు ఆరు కోట్లు మం జూరు చేసిందన్నారు. యూనియన్ బ్యాంకు విజయవాడ జోనల్ హెడ్, ఎస్ఎల్ బీసీ రాష్ట్ర కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు మాట్లాడుతూ, మచిలీపట్నంలో ఎస్ఎల్‌బీసీ కార్యాలయం ప్రారంభించామన్నారు. ఇమిటేషన్ జ్యూయలరీ యూనియన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పివి సుబ్బారావు మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈ క్లస్టర్‌లో ఎస్ఎల్ బీసీ కార్యక్రమాల్లో జ్యూయలరీ వ్యాపారులు ఒక గ్రూపుగా చేరడం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ కె వెంకట్రావు, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరు వి.చంద్రమౌళి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు ఆర్ వెంకట్రావు ప్రసంగించారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో ఇమిటేషన్ జ్యూయలరీ అసోసియేషన్ కార్యదర్శి జితేంద్ర తో పాటు పలువురు నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు. కాగా, పట్టాభి స్మారక భవనానికి నిధుల విడుదల విషయమై ప్రశ్నించగా, వివాదాస్పదంగా ఉం డటం వల్లే నిధులు విడుదల చేయలేక పోయామని నితేశ్ రంజన్ తెలిపారు.

యువకుడికి తీవ్రగాయాలు

బంటుమిల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అర్తమూరులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పోలగాని పూర్ణతేజ బైక్‌పై వెళ్తూ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన పూర్ణతేజను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

రేషన్ బియ్యం పట్టివేత

కోడూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని ఎస్సై చాణిక్య పట్టుకున్నారు. ఉల్లిపాలెం - భవానిపురం వారధి మీదుగా భక్తుల రాజు అనే వ్యక్తి వ్యాన్‌లో తరలిస్తుండగా బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నాగాయలంక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాచుగుంటలోని 525 కుటుంబాలకు శనివారం రూ.9.18 లక్షల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహమ్మద్, జేసీఐ కో-ఆర్డినేటర్ విశ్వేశ్వరరావు, కామిశెట్టి ప్రమోద్ కుమార్, తహసీల్దార్ ఎం.హరనాథ్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రఫీ తదితర అధికారులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

నాగాయలంక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మెరకపాలెంకు చెందిన చాట్రగడ్డ జానకి రామయ్య మృతి చెందాడు. పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ రూ.5 వేలు, జై భీమ్ సంఘం రూ.5 వేల అందజేసింది. బాబురావు, వరప్రసాద్, నవీన్, రంగబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» గృహ ప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ యనమలకుదురు శివాలయం దగ్గరలో గ్రూప్ హౌస్ నందు సింగల్ రూమ్ పోర్షన్ 12 లక్షలు, 2 BHK 33L, పెంట్ హౌస్ 2 BHK 30L మరియు 22L కలవు. ✆ 92909 85522, 99630 72609.
AJB -194287

» 3 BHK FLAT EAST FACING SRINIVAS NAGAR BANK Colony For SALE READY To Occupy ✆ 88850 07677, 88855 05566.
AJB -921

» పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, 2 BHK, 3 BHK ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం, గృహ ప్రవేశానికి సిద్ధం. సంప్ర. 76740 82458
AJB - 279

» తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3 BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.,) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. USD : 135 చ.గ. ✆ 92464 95388
AJB - 298

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-194086

PLOT FOR SALE

» AP, రాజధాని అమరావతిలో నేషనల్ హైవే & న్యూ సచివాలయానికి దగ్గర అమరావతి రోడ్ ప్రక్కన, కంతేరులో CRDA గేటెడ్ కమ్యూనిటిలో చ.గ. రూ. 25000/- కే. లోన్ సౌకర్యం. ✆ 99859 40379
AJB -194274

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న నూజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ఫ్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.73372 42575
AJB -90

HOUSE FOR SALE

» పెనమలూరు బస్టాప్‌కి దగ్గర, ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. బందరురోడ్డుకి వాకబుల్‌లో ఈడుపుగల్లు నందు 200 గ.ప్లాటు అమ్మబడును ✆ 93933 39929, 90324 01872
AJB -299

FOR SALE

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గలలో న్యూ 3 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.2లో అమ్మకం ✆ 80746 23884, 83176 37676
AJB -194364

TO-LET COMMERCIAL

» సూరంపల్లి - నూజీవీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 8,400 S.Ft. 3 స్టేర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు అద్దెకు సంప్ర. 94401 74206, 98854 61108
AJB - 194317

REAL ESTATE

» మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో పొలములు, ఇండ్లు, స్థలములు అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి Ph: 94403 47806
AJB -194368

» రిషి కన్సల్టెన్సీ : విజయవాడలో అపార్ట్‌మెంట్స్, ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్, అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించగలరు. సెల్ : 73969 11007
AJB - 194284

LAND FOR SALE

» ఆగిరిపల్లి దగ్గర శోభనాపురం ఊరి మధ్యలో 57 1/2 సెంట్లు మామిడి తోట, టేకు మొక్కల పొలం అమ్మబడును. వివరములకు ✆ 94401 85256
AJB -834

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

BUILDING & CONSTRUCTION

» కమర్షియల్ బిల్డింగ్ & అపార్టుమెంట్స్ డెవలప్‌మెంట్/ వర్క్ కాంట్రాక్టులు, అనుభవం కలిగిన ఇంజనీర్ల పర్యవేక్షణలో చేయబడును. ✆ 88850 07677, 88855 05566.
AJB -922

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 టేకువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 194092

CHANGE OF NAME

» I Called ABDUL SAKINA BEE (old Name) to SAKINA BEE (New Name) W/o Abdul Shukoor, Resident of D.No. 13-15/1, GF/1, Sri Lakshmi Narasimha Residency, Tadigadapa Donka Road, Yanamalakuduru, Vijayawada Rural NTR District. A.P., I have Changed my name SAKINA BEE W/o Abdul Shukoor, Here after my name as known as SAKINA BEE
AJB - 225652

OLD AGE HOME

» శబరి ఓల్డ్ ఏజ్ హోమ్ : వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణముతో కూడిన వృద్ధాశ్రమం. సంప్ర. 99669 38969, 90304 76868
AJB-194303

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818
AJB - 194367

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

TO - LET

» విజయవాడ, ఆటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : 96181 26161
AJB - 194278

WATERPROOFING

» శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ : L & T టెక్నీషియన్స్‌చే శ్లాబ్స్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూమ్ లీక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. సెల్ : 9000 100 578
AJB-194289

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ. 45/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737